# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 20 సంచిక: 178 హైదరాబాద్, 04-01-2026, ఆదివారం పేజీలు: 12 వెల: 1.00


## ఘనంగా సావిత్రి బాయి పూలే 195 వ జయంతి వేడుకలు



హైదరాబాద్, జనవరి 03(భారత శక్తి )రైల్వే ఒ బి సి అసోసియేషన్, హైదరాబాద్ బ్రాంచి ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జోనల్ నాయకులు సి. రమేష్, ఎం పి మీనాక్షి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ క్రీడాకారులు భాస నాగమణి, యెడల సౌందర్య, అజేత సవర్సన లను సన్మానించారు. యూనియన్ నాయకులు బాల స్వామి, రవీందర్, లింగమూర్తి, ట్రేడ్ యూనియన్ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేల ప్రవర్తనపై సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్




హైదరాబాద్, జనవరి 3,(భారత శక్తి): తెలంగాణ శాసనసభ సమావేశాల సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేల ప్రవర్తనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇవాళ(శనివారం) అసెంబ్లీలో 'నీళ్లు – నిజాలు'పై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ జరుగుతున్న సమయంలో పలువురు ఎమ్మెల్యేలు సభలో ఉండకుండా లాబీల్లో తిరగడంపై సీఎం రేవంత్ సీరియస్‌గా స్పందించారు. ప్రభుత్వం కీలక అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తున్న సమయంలో.. కొందరు ఎమ్మెల్యేలు సభకు గైర్హాజరు కావడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు సీఎం రేవంత్‌రెడ్డి.

ంఃఔ ఛానల్ ఫాలో అవ్వండి

ఇది ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించే అంశమనిపేర్కొన్నారు. ప్రజలు అసెంబ్లీ సమావేశాలను గమనిస్తున్న వేళ ఎమ్మెల్యేలు మరింత బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. సభలో లేని ఎమ్మెల్యేల తీరు.. పార్టీ క్రమశిక్షణకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, విధానాలపై చర్చ జరుగుతున్నప్పుడు ఎమ్మెల్యేలు తప్పనిసరిగా సభలో ఉండాలని, ప్రజలకు జవాబుదారీతనం చూపించాల్సిన అవసరం ఉందని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి.

ఈ నేపథ్యంలో కాంగ్రెస్ విప్‌లకు ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. వెంటనే లాబీల్లో ఉన్న ఎమ్మెల్యేలందరినీ సభలోకి పిలిపించాలని, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విప్‌లను ఆదేశించారు. శాసనసభలో క్రమశిక్షణ, హాజరు తప్పనిసరని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, అభివృద్ధి ప్రణాళికలు ప్రజల ముందుకు తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలపై ఉందని సీఎం గుర్తు చేశారు. అలాంటి సమయంలో సభకు దూరంగా ఎమ్మెల్యేలు ఉండటం సరైన పద్ధతి కాదని చెప్పుకొచ్చారు. ప్రతి ఎమ్మెల్యే పార్టీకి, ప్రభుత్వానికి జవాబుదారుడుగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈ అంశం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. భవిష్యత్తులో శాసనసభ వ్యవహారాల్లో ఎమ్మెల్యేల హాజరుపై మరింత కఠినంగా వ్యవహరించే అవకాశముందని తెలుస్తోంది.




కొండగట్టు జనవరి 3,(భారత శక్తి):: గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదం నుంచి తనను కొండగట్టు అంజన్నే కాపాడారని ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయ స్వామిని నేడు ఏపీ డిప్యూటీ సీఎం దర్శించుకున్నారు. తెలంగాణ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.. ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వాయుపుత్ర సదన్ ధర్మశాల, దీక్ష విరమణ మండపానికి భూమి పూజ చేశారు. రూ.35.19 కోట్ల టీటీడీ నిధులతో 100 గదులు ఉండేలా ధర్మశాలను నిర్మించేందుకు నిర్ణయించిన విషయం తెలిసిందే (ఈ సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం మీడియాతో మాట్లాడారు. 'అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నామంటే దేవుడి దయ ఉండాలి. కొండగట్టు నాకు పునర్జన్మను ఇచ్చింది. గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదం నుంచి నేను ఎలా బయటపడ్డానో తలుచుకుంటే ఇప్పటికీ ఆశ్చర్యం వేస్తుంది. కొండగట్టు అంజన్నే నన్ను కాపాడారు' అని అన్నారు. టీటీడీ, తెలంగాణ నేతల సమిష్టి కృషితోనే ధర్మశాల నిర్మాణం విషయంలో ముందడుగు పడిందని అన్నారు. భక్తుల బలమైన సంకల్పంతో ఇది సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు. ఈ పర్యటన సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ బృందావనం రిసార్ట్‌లో సర్పంచ్‌లు, జనసేన కార్యకర్తలతో కూడా సమావేశమయ్యారు.

## తెలుగు రాష్ట్రాల్లో సంచలనం..




హైదరాబాద్, జనవరి 3,(భారత శక్తి):

భాగ్యనగరంలోని నానక్‌రామ్‌గూడలో ఇవాళ(శనివారం) ఈగల్ టీమ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. ఈ సోదాల్లో బీజేపీ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి (ఓఒం ంటతినిజీతీజీఎజీనిజీ ఖీవటటఎ) కుమారుడు సుధీర్‌రెడ్డి (ాబీటష్త్రవవతీ ఖీవటటఎ) డ్రగ్స్ తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో సుధీర్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని చెక్ చేశారు.

ఈ పరిశీలనలో సుధీర్‌రెడ్డికి డ్రగ్స్ పాజిటివ్ వచ్చింది. వెంటనే ఆయనని అరెస్ట్ చేసి, డీ–అడిక్షన్ సెంటర్‌కి తరలించారు. సుధీర్‌రెడ్డితో పాటు మరో వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం సుధీర్‌రెడ్డిని పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం. ఆయనకు డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చాయి, ఎవరు సరఫరా చేశారనే కోణంలో పోలీసులు విచారిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కేసును పోలీసులు సీరియస్‌గా తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సుధీర్‌రెడ్డి డ్రగ్స్ కేసు ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

కాగా, సుధీర్‌రెడ్డి గత కొంతకాలంగా డిప్రెషన్‌లో ఉన్నట్లు ఈగల్ టీమ్ గుర్తించింది. ఈగల్ టీమ్‌కి వచ్చిన ఫోన్ కాల్‌తో సుధీర్‌రెడ్డి ఇంట్లో సోదాలు కొనసాగాయి. ఈ క్రమంలో ఆయనతో పాటు ఇంట్లో ఉన్న మరో ఇద్దరు స్నేహితులని అరెస్ట్ చేశారు. సుధీర్‌రెడ్డికి మాత్రమే గంజాయి పాజిటివ్, మిగిలిన ఇద్దరు స్నేహితులకు నెగిటివ్‌గా నిర్ధారించారు. సుధీర్‌రెడ్డిని డీ అడిక్షన్ సెంటర్‌కి తరలించారు. సోదాల సమయంలో డ్రగ్స్, గంజాయి దొరకలేదని ఈగల్ టీమ్ అధికారులు చెబుతున్నారు. డిప్రెషన్ కారణంగానే డ్రగ్స్‌కి సుధీర్‌రెడ్డి అలవాటు పడినట్లు తెలిపారు. సుధీర్‌రెడ్డి ఈ కేసులో పట్టుబడిన తర్వాత కుటుంబ సభ్యులకు ఈగల్ టీమ్ అధికారులు సమాచారం ఇచ్చారు.

ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. ఈ నేపథ్యంలో రాజకీయ కుటుంబ సభ్యుల డ్రగ్స్ వినియోగంపై ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇలాంటి ఘటనలు బయటకు రావడంతో యువతపై ప్రభావం చూపించే డ్రగ్స్‌ను అరికట్టడానికి ప్రభుత్వం, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు సూచిస్తున్నారు.

# భారీ ఎన్‌కౌంటర్..

## 14 మంది మావోయిస్టులు మృతి

ఛత్తీస్‌గఢ్ జనవరి 3, ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది శనివారం మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు తమ ప్రాణాలు కోల్పోయారని పోలీసులు వెల్లడించారు. మృతుల్లో కొంటా ఏరియా కమిటీ కార్యదర్శి మంగడు ఉన్నారు. ఘటనా స్థలం నుంచి ఏకే–47, ఇన్సాస్ రైఫిల్స్, ఇతర ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మృతి చెందారు.

మావోయిస్టుల ఏరివేతలో భాగంగా కిష్టారం పోలీసు స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం సుక్మా జిల్లా రిజర్వ్ గార్డ్ సెర్చ్ ఆపరేషన్‌ను ప్రారంభించింది. ఈ క్రమంలో పామ్లూరు గ్రామం సమీపంలో ఇరువర్గాల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఘటనలో మొత్తం 12 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోగా.. మంగడు మినహా మిగతా వారి వివరాలు వెల్లడికావాల్సి ఉంది. మరోవైపు.. బీజాపుర్ జిల్లాలో జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు చనిపోయారు. ఈ ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు.



కాగా.. గత ఏడాది జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 285 మందికిపైగా మావోయిస్టులు మృతి చెందారు

హైదరాబాద్,జనవరి 3,(భారత శక్తి): తెలంగాణ అసెంబ్లీలో కృష్ణా నదీ జలాల హక్కులపై లఘు చర్చ ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ()మాట్లాడుతూ.. కృష్ణా నదీ జలాల విషయంలో గొప్పగా చేశామంటూ బీఆర్ఎస్ పార్టీ చెప్పుకుంటోందని విమర్శించారు. కృష్ణా నదీ జలాల్లో ఒక్క నీటి చుక్క కూడా వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలంగాణ హక్కులను కాపాడటంలో ఎక్కడా రాజీపడబోమని తేల్చిచెప్పారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే కృష్ణా జలాలపై తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని మంత్రి ఆరోపించారు. తెలంగాణకు 299 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలుగా నీటి వాటాలపై బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సంతకాలు చేశారని గుర్తుచేశారు.



భారత శక్తి

# కరిగిపోతున్న డాలర్ డ్రీమ్స్...

అగ్రరాజ్యం అమెరికా విదేశీ ఉద్యోగులను తగ్గిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అమెరికా వెళ్లాలని భావిస్తున్న ప్రయాణికులకు దిమ్మతిరిగే షాక్ ఇచ్చేలా టూరిస్ట్ వీసా ఫీజులను యూఎస్ భారీగా పెంచింది అన్న వార్తలు ఇప్పుడు హల్చల్ చేస్తున్నాయి. ఈ నిర్ణయంతో ముఖ్యంగా భారతీయులు, విద్యార్థులు, పర్యాటకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడు అయ్యాక విదేశీ ఉద్యోగులపై కక్ష గట్టాడు. ముఖ్యంగా భారతీయులను వెళ్లగొట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. నూతన సంవత్సరాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ మార్పులు అమల్లోకి తీసుకువచ్చినట్లు చెప్తున్నారు. దీని ప్రకారం ఇప్పటివరకు 17 వేల రూపాయలు వీసా ఫీజుగా చెల్లిస్తే, ఇకపై 40వేల రూపాయలు వీసా ఫీజుగా చెల్లించాలి. కానీ ఇందులో కొంత ఉపశమనం ఇచ్చే వార్త కూడా యూఎస్ ప్రభుత్వం చెప్పింది, ఎవరైతే యూఎస్ వెళ్లి తిరిగి చెప్పిన సమయంలోనే తిరిగి వస్తారో వారికి వీసా ఇంటిగ్రిటీ ఫీజుగా వసూలు చేసే 250 డాలర్లు తిరిగి ఇస్తారని చెప్తున్నారు. అయితే యూఎస్ తాజా నిర్ణయం అయిన వీసా ఫీజుల పెంపుతో విదేశీ ప్రయాణ ఖర్చులు మరింత పెరిగే అవకాశముంది. ఇప్పటికే విమాన టికెట్లు, హోటల్ ఖర్చులు పెరిగిన నేపథ్యంలో తాజా నిర్ణయం ప్రయాణికులపై అదనపు ఆర్థిక భారం పడుతుంది. ముఖ్యంగా అమెరికాకు టూరిజం, బిజినెస్, కుటుంబ సభ్యుల సందర్శన కోసం వెళ్లే వారికి ఈ నిర్ణయం ఇబ్బందికరంగా మారింది. డాలర్ డ్రీమ్స్! అమెరికాలో ప్రస్తుతం ఉత్పన్నం అవుతున్న పరిస్థితులు.. భారతీయ మిడిల్ క్లాస్ ను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ విషయం అందరూ పదేపదే చర్చించుకుంటున్నారు. అయితే.. ఎందుకు ఆందోళన చెందాలి? అనేది ముందుగా మనం ఆలోచించాలి. అమెరికాలో ఉద్యోగాలు ఇక తగ్గిపోతాయనే భయం, అమెరికాకు చేసే ఎగుమతులు మందగిస్తాయనే భయం.. మిగిలిన యావత్ ప్రపంచాన్ని కూడా ఆందోళనకు గురిచేస్తుండవచ్చు. కానీ కొంచెం లోతుగా, భిన్నంగా ఆలోచిస్తే ఇవన్నీ కూడా అర్థం లేని భయాలే అనిపిస్తుంది. అధిక సంపాదన, అధిక లాభాలు.. ఇలా 'అధిక' అనే పదాన్ని పట్టించుకోకపోతే గనుక.. ఇక ఎవ్వరికీ ఏ చింతా లేదు. నిజానికి ఈ భయాలు మనం పరాధీనులుగా మారిపోతున్నామా అనే అనుమానాన్ని మనకు కలిగిస్తున్నాయి. అమెరికాలో చదువులకోసం లక్షలు కాదు కదా.. కోట్ల రూపాయలు అయినా ఖర్చు పెట్టడానికి మిడిల్ క్లాస్ కూడా సిద్ధమవుతున్నారు. అందరిలోనూ ఇప్పుడు ఆందోళనే. అమెరికాలో పై చదువుల కోసం వెళ్లే వారు నిజంగానే చదువు మీద శ్రద్ధతో వెళుతున్నారా? 'భారత దేశంలో దొరకని నాణ్యమైన విద్య నేర్చుకోవచ్చు' అనే నమ్మకంతో వెళుతున్న వారు ఎందరు? కనీసం ఒక్క శాతం అయినా కేవలం ఇక్కడ నేర్చిన విద్యను మరింత మెరుగుపరుచుకోవడానికి మాత్రమే అమెరికాకు వెళ్లి రావాలని అనుకునే వాళ్ళు ఉన్నారా? ఈ ప్రశ్నలకు ఉన్నారని జవాబు చెప్పడం చాలా కష్టం. అమెరికా చదువుల కోసం వెళుతున్న వారిని కదలిస్తే.. అక్కడి డాలర్ల సంపాదన గురించి.. ఇక్కడకు అక్కడకు సంపాదనలో ఉండే తేడా గురించిన ఆశ కనిపిస్తున్నదే తప్ప.. అక్కడి చదువులు తమను ఎంత పదును పెడుతున్నాయనే చర్చ ఎప్పటికీ ఉండదు. అమెరికాలో చదువుకోవడానికి వెళుతున్న విద్యార్థులు కూడా అన్ని రకాల నిబంధనలను అతిక్రమించి.. చిరుద్యోగాలు, కూలిపనులు చేసుకుంటూ డాలర్లు సంపాదించడానికి వెళ్లిన తొలిరోజునుంచి దృష్టి పెడుతుండడాన్ని కూడా మనం గమనించాలి. ట్రంప్ సుంకాలు విధించినప్పటినుంచి భారత్ నుంచి ప్రధానంగా ఫార్మా, ఆక్వా తదితర రంగాలు ప్రభావితం అవుతాయని అంతా అంచనా వేస్తూ వచ్చారు. ఈ రంగాలు దెబ్బతింటాయని, ఎగుమతులు తగ్గుతాయని, ఆ పరిశ్రమల మీద ఆధారపడిన వేలమంది జీవితాలు గందరగోళంలో పడతాయని రకరకాల వ్యాఖ్యానాలు వినిపిస్తూ వస్తున్నాయి. అయితే ఈ రంగాలతో సంబంధం లేని, అమెరికా పరిణామాలతో సంబంధంలేని సగటు భారతీయుల వాదన మరోరకంగా వినిపిస్తూ ఉంటుంది. ఆక్వారంగమే తీసుకుందాం. అమెరికా ఎగుమతుల పుణ్యమాని.. వేల ఎకరాల సారవంతమైన పంట భూములు చేపల, రొయ్యల చెరువులుగా మారిపోయాయి. దీని వల్ల.. భూసారం దెబ్బతింటోంది. పర్యావరణానికి అనన్యమైన హాని జరుగుతోంది. భూగర్భజలాలు కూడా నాశనం అవుతున్నాయి. రకరకాల కాలుష్యాలు పెరుగుతున్నాయి. ఇదంతా పర్యావరణ వేత్తలు ఆక్వారంగం విశ్వరూపం గురించి వెలిబుచ్చే ఆవేదనలు. అదేసమయంలో సగటు వ్యక్తుల వాదన ఇంకోటి కూడా ఉంది. మన ఆక్వా ఉత్పత్తుల్లో అత్యంత నాణ్యమైన రొయ్యలను భారతీయ మార్కెట్ కు అస్సలు అందుబాటులో ఉంచకుండా పూర్తిగా ఎగుమతులు చేసేస్తున్నారనేది ఒక వాదన. ఇక్కడి నేలలను నిస్సారం చేస్తున్నారు.. ఇక్కడి వనరులను వాడుకుంటున్నారు. ఇక్కడి పర్యావరణాన్ని నాశనం చేస్తున్నారు. అంతా కలిపి వాటిని తినే భాగ్యం మాత్రం విదేశాలకే ఉండాలన్నట్టుగా వ్యవహరిస్తున్నారు.. అని వారు వాదిస్తున్నారఇప్పుడు ఈ సుంకాలు ఆక్వా పరిశ్రమ మీద ప్రభావం చూపిస్తే.. ఆ రంగం తక్కువ నష్టాలతో బయటపడడానికి వేరే ప్రత్యామ్నాయమే లేదా? అనేది ప్రధానంగా ఆలోచించాల్సిన సంగతి. ఇతర దేశాలకు ఎగుమతులు చేసుకుంటే మాత్రమే అధిక లాభాలు దక్కుతాయా? భారతీయ మార్కెట్ ఎప్పటికీ.. తమ నాణ్యమైన రొయ్యలను కొనుగోలు చేసే శక్తితో లేదని వారు అనుకుంటున్నారా? అనేవన్నీ కూడా చర్చకు రావాల్సిన అంశాలే. ఏదిఏమైనప్పటికీ మోడీ చెప్పిన మాట నిజం. ఇతరులమీద ఆధారపడడం అనేదే మనకు అసలైన శత్రువు. రొయ్యల పరిశ్రమకు సంబంధించిన వారు కూడా స్వదేశీ మార్కెట్ ద్వారానే గరిష్టమైన లాభాలు సంపాదించుకోవడం ఎలాగో అన్వేషించగలిగిన నాడు.. ట్రంప్ కాదు కదా.. అంతకంటె బలమైన, అంతకంటె క్రూరమైన ప్రపంచ పాలకుడు మరొకడు అవతరించినా కూడా.. మనల్ని ఎలాంటి ఒత్తిడికి గురిచేయలేడు అనేది వాస్తవం. కొంచెం పచ్చిగా చెప్పుకోవాలంటే.. అక్కడ ఎమ్మె?స్ డిగ్రీ చేయడం అనేది.. అక్కడ ఉద్యోగం దొరకబుచ్చుకోవడం కోసం ఒక సాకు మాత్రమే. ప్రధాన లక్ష్యం.. సంపాదనే. ఆ క్లారిటీ అందరికీ ఉన్నది గనుకనే.. తొలినాటినుంచి సంపాదన మీద దృష్టిపెడుతూ వస్తున్నారు. ఈ క్రమంలో హెచ్?1బీ వీసా నిబంధనలు కఠినతరం చేశారు. వీసా ఫీజు రూ.లక్ష డాలర్లకు పెంచారు. తాజాగా వీసా కేటాయింపు ప్రక్రియలో ర్యాండమ్ లాటరీ వ్యవస్థను మార్చి, వేతనం, నైపుణ్యాల ఆధారంగా జారీ చేయాలని నిర్ణయించారు. ఈ మార్పులు ఫెడరల్ రిజిస్టర్‌లో ప్రచురితమయ్యాయి. 2027 ఆర్థిక సంవత్సరం క్యాప్ రిజిస్ట్రేషన్ నుంచి అమలవుతాయి. ఇకపై అధిక వేతనాలు పొందే నిపుణులకు ఎంపిక అవకాశాలు గణనీయంగా పెరుగుతాయిఅమెరికా కార్మిక శాఖ, హెచ్?1బీ ఉద్యోగుల వేతనాలను నాలుగు లెవల్స్‌గా వర్గీకరించింది. ఎంట్రీ?లెవల్ వర్కర్లు ? ర్యాండమ్ లాటరీలో ఒక్కసారి మాత్రమే పాల్గొంటారు (ఛాన్స్ 15% తగ్గుతుంది)మధ్యస్థ నైపుణ్యం ? రెండుసార్లు ఎంపిక అవకాశం (31% ఛాన్స్). అధిక నైపుణ్యం ? మూడుసార్లు ప్రవేశం (46% అవకాశం). అత్యధిక వేతనం ? నలుసార్లు లాటరీలో పాల్గొనవచ్చు ( (61% ఎంపిక ఛాన్స్). హెచ్?1బీ/హెచ్?4 అపాయింట్‌మెంట్ ఆలస్యాలతో భారతీయ వలసదారులు ఇబ్బంది పడుతున్నారు. చట్ట ఉల్లంఘనలకు క్రిమినల్ కేసులు, జరిమానాలు విధిస్తామని హెచ్చరించింది. ట్రంప్ పరిపాలన అక్రమ వలసలను అరికట్టి, సరిహద్దులు, పౌరుల భద్రతకు కట్టుబడి ఉందని స్పష్టం చేసింది.

# రాయలసీమ జిల్లాలకు మహర్ధశ

తిరుపతి, జనవరి 3)(భారత శక్తి):

దేశంలో రెండు కీలక జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్రం ఆమోదం తెలిపింది. మహారాష్ట్రలో నాసిక్–సోలాపూర్–అక్కల్‌కోట్ వరకు రూ.19,142 కోట్లతో 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ నిర్మాణం, ఒడిశాలో ఔఊ–326 విస్తరణ ఈ ప్రాజెక్టులలో ఉన్నాయి. ఈ కారిడార్లు ఏపీతో అనుసంధానం కానున్నాయి. ఈ కారిడార్ వల్ల రాయలసీమ జిల్లాల నుంచి మహారాష్ట్ర నగరాలకు రవాణా సమయం గణనీయంగా తగ్గుతుంది. పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అంటున్నారు..దేశంలో 2 కీలకమైన జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. రూ.20,668 కోట్ల వ్యయంతో కేంద్ర ప్రభుత్వం ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ ప్రాజెక్టును చేపడుతుంది. కేంద్రం ఆమోదించిన ఈ రెండు ప్రాజెక్టుల్లో ఒకటి మహారాష్ట్రలోని నాసిక్–సోలాపూర్–అక్కల్‌కోట్ వరకు రూ.19,142 కోట్లతో 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ నిర్మాణం. మరొకటి ఒడిశాలోని ఔఊ–326 (మోహన–కోరాపుట్)ను రూ.1,526 కోట్లతో విస్తరణ. ఈ మెగా ప్రాజెక్టుల ద్వారా ఆంధ్రప్రదేశ్ కూడా అనుసంధానం కానుందిఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్‌ను సోలాపూర్ వద్ద ప్రస్తుతం నిర్మిస్తున్న సోలాపూర్–చెన్నై 4 వరుసల నేషనల్ హైవేతో అనుసంధానిస్తారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ వల్ల రాయలసీమ జిల్లాల నుంచి మహారాష్ట్రలోని ముఖ్య పట్టణాలైన ముంబై, పుణే, నాసిక్ నగరాలకు రవాణా సమయం గణనీయంగా తగ్గుతుంది. అలాగే, ఏపీలోని పారిశ్రామిక హబ్‌లైన ఓర్వకల్లు, కొప్పర్తికి సరుకు రవాణా మెరుగుపడుతుంది. సోలాపూర్–చెన్నై రోడ్డు కర్ణాటకలోని కోస్గి, రాయచూరు, తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లాతో పాటుగా ఏపీలోని కర్నూలు, నంద్యాల, కడప, రేణిగుంట మీదుగా తమిళనాడులోని చెన్నై పోర్టుకు చేరుకుంటుంది. ఈ రెండు కారిడార్‌లు అనుసంధానమైతే కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్‌లలో స్థాపించే వివిధ పరిశ్రమలు ఉత్పత్తి చేసే సరుకు రవాణాకు ఎంతగానో ఉపయోగపడుతుంది. పశ్చిమాది రాష్ట్రాల నుంచి తిరుమలకు వచ్చే భక్తులకు కూడా ఇది ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. సోలాపూర్–చెన్నై హైవేలో భాగంగా కర్నూలు జిల్లాలోని తుంగభద్ర, హంద్రీ నదులపై భారీ బ్రిడ్జిల నిర్మాణ పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఈ కారిడార్ల ద్వారా పశ్చిమ, దక్షిణాది రాష్ట్రాల అనుసంధానం కానున్నాయి. దీని వల్ల కొప్పర్తి, ఓర్వకల్లు నోడ్‌లలో పరిశ్రమల స్థాపనకు




పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చే అవకాశం ఉంది. ఈ కారిడార్ల ద్వారా రాయలసీమలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయి. ప్రస్తుతం కర్నూలు, నంద్యాల, కడప, తిరుపతి, అనంతపురం జిల్లాల ప్రజలు సోలాపూర్ వెళ్లాలంటే, హైదరాబాద్ మీదుగా వెళ్లాల్సి వస్తోంది. సోలాపూర్–చెన్నై హైవే నిర్మాణం పూర్తయితే కర్నూలు, మహబూబ్‌నగర్, రాయచూరు మీదుగా సోలాపూర్ చేరుకోవచ్చు. దీని వల్ల కర్నూలు నుంచి సోలాపూర్‌కు దాదాపు 100 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. మరోవైపు, ఒడిశాలోని ఔఊ–326 రోడ్డును 206 కి.మీ. మేర విస్తరించడానికి కేంద్రం రూ.1,526 కోట్లు కేటాయించింది. దీని వల్ల మోహన–కోరాపుట్ నుంచి రాయ్‌పూర్–విశాఖపట్నం కారిడార్‌కు అనుసంధానం ఏర్పడుతుంది. దీనివల్ల ఛత్తీస్‌గఢ్, ఒడిశా నుంచి విశాఖపట్నం పోర్టుకు సరుకు రవాణా వేగంగా జరుగుతుంది. ఈ ప్రాజెక్టులు మహారాష్ట్రతో పాటు తెలుగు రాష్ట్రాలకు జీవనాడిలాంటివని, ఉపాధి అవకాశాలు ఎంతగానో మెరుగుపడతాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. దేశంలో 2 కీలకమైన జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. రూ.20,668 కోట్ల వ్యయంతో కేంద్ర ప్రభుత్వం ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ ప్రాజెక్టును చేపడుతుంది. కేంద్రం ఆమోదించిన ఈ రెండు ప్రాజెక్టుల్లో మహారాష్ట్రలోని నాసిక్–సోలాపూర్–అక్కల్‌కోట్ వరకు రూ.19,142 కోట్లతో 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ నిర్మాణం ఒకటి కాగా.. ఒడిశాలోని ఔఊ–326 (మోహన–కోరాపుట్)ను రూ.1,526 కోట్లతో విస్తరణ ఈ ప్రాజెక్టులలో ఉన్నాయి. ఈ మెగా ప్రాజెక్టుతో ఆంధ్రప్రదేశ్ కూడా అనుసంధానం కానుంది. ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్‌ను.. సోలాపూర్ వద్ద ప్రస్తుతం నిర్మిస్తున్న సోలాపూర్–చెన్నై 4 వరుసల నేషనల్ హైవేతో అనుసంధానిస్తారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ వల్ల రాయలసీమ జిల్లాల నుంచి మహారాష్ట్రలోని ముఖ్య పట్టణాలైన ముంబై, పుణే, నాసిక్ నగరాలకు రవాణా సమయం గణనీయంగా తగ్గుతుంది. అలాగే, ఏపీలోని పారిశ్రామిక హబ్‌లైన ఓర్వకల్లు, కొప్పర్తికి సరుకు రవాణా మెరుగుపడుతుంది. సోలాపూర్–చెన్నై రోడ్డు కర్ణాటకలోని కోస్గి, రాయచూరు, తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లాతో పాటుగా ఏపీలోని కర్నూలు, నంద్యాల, కడప, రేణిగుంట మీదుగా తమిళనాడులోని చెన్నై పోర్టుకు చేరుకుంటుంది. ఈ రెండు కారిడార్‌లు అనుసంధానమైతే కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్‌లలో స్థాపించే వివిధ పరిశ్రమలు ఉత్పత్తి చేసే సరుకు రవాణాకు ఎంతగానో ఉపయోగపడుతుంది. పశ్చిమాది రాష్ట్రాల నుంచి తిరుమలకు వచ్చే భక్తులకు కూడా ఇది ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. సోలాపూర్–చెన్నై హైవేలో భాగంగా కర్నూలు జిల్లాలోని తుంగభద్ర, హంద్రీ నదులపై భారీ బ్రిడ్జిల నిర్మాణ పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఈ కారిడార్ల ద్వారా.. పశ్చిమ, దక్షిణాది రాష్ట్రాల అనుసంధానం కానున్నాయి. దీని వల్ల కొప్పర్తి, ఓర్వకల్లు నోడ్‌లలో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చే అవకాశం ఉంది. ఈ కారిడార్ల ద్వారా రాయలసీమలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయి. ప్రస్తుతం కర్నూలు, నంద్యాల, కడప, తిరుపతి, అనంతపురం జిల్లా ప్రజలు.. సోలాపూర్ వెళ్లాలంటే.. హైదరాబాద్ మీదుగా వెళ్లాల్సి వస్తోంది. సోలాపూర్–చెన్నై హైవే నిర్మాణం పూర్తయితే కర్నూలు, మహబూబ్‌నగర్, రాయచూరు మీదుగా సోలాపూర్ చేరుకోవచ్చు. దీని వల్ల కర్నూలు నుంచి సోలాపూర్‌కు దాదాపు 100 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. మరోవైపు, ఒడిశాలోని ఔఊ–326 రోడ్డును 206 కి.మీ. మేర విస్తరించడానికి కేంద్రం రూ.1,526 కోట్లు కేటాయించింది. దీని వల్ల మోహన–కోరాపుట్ నుంచి రాయ్‌పూర్–విశాఖపట్నం కారిడార్‌కు అనుసంధానం ఏర్పడుతుంది. దీనివల్ల ఛత్తీస్‌గఢ్, ఒడిశా నుంచి విశాఖపట్నం పోర్టుకు సరుకు రవాణా వేగంగా జరుగుతుంది. ఈ ప్రాజెక్టులు మహారాష్ట్రతో పాటు తెలుగు రాష్ట్రాలకు జీవనాడిలాంటిదని, ఉపాధి అవకాశాలు ఎంతగానో మెరుగుపడతాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.

# కాపు నేతలకు గాలం

కాకినాడ, జనవరి 3, (భారత శక్తి):

ఏపీలో రాజకీయాలు విచిత్రంగా మారుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం ఇప్పటినుంచి పార్టీలు వ్యూహరచన చేస్తున్నాయి. ముఖ్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా గెలవాలని భావిస్తోంది. ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచి క్యాష్ చేసుకోవాలని చూస్తోంది. సామాజిక వర్గాలను తెరపైకి తెచ్చి మరోసారి విజయం అందుకోవాలని భావిస్తోంది. కానీ అది అంత సులువుగా దక్కేలా లేదు. ఎందుకంటే 2014 నుంచి 2024 వరకు వైసిపి చేపట్టిన ఈ ఫార్ములా ఆ పార్టీకి వర్కౌట్ అయింది. కానీ ఇప్పుడు ఎంత మాత్రం అది సాధ్యమయ్యే అవకాశం లేదు. కుల సమీకరణల ద్వారా రాజకీయం చేస్తామంటే కుదిరే పని కూడా కాదు. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ ను దృష్టిలో పెట్టుకొని కాపు సామాజిక వర్గంపై జగన్మోహన్ రెడ్డి ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. గతం మాదిరిగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అనే నినాదం పక్కకు వెళ్లిపోయినట్లు సమాచారం. వాస్తవానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంప్రదాయ ఓటు బ్యాంక్ అనేది రెడ్డి సామాజిక వర్గంతో పాటు ఎస్సీ సామాజిక వర్గాలే ఉండేవి. 2014 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలబడడానికి కారణం ఆ రెండు సామాజిక వర్గాలు మాత్రమే. రాయలసీమలో రెడ్డి సామాజిక వర్గ ప్రాబల్యం ఉన్న ప్రాంతం కావడంతో అక్కడ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిలబడగలిగింది. ఎస్సీలతో పాటు ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గాల్లో గెలవగలిగింది వైయస్సార్ కాంగ్రెస్. అయితే 2019 ఎన్నికల్లో ఆ రెండు సామాజిక వర్గాలు స్టాండ్ అయ్యాయి. ఆపై మిగతా సామాజిక వర్గాలు సహకరించాయి. దీంతో అంతులేని, అద్భుత విజయం సొంతం చేసుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ 2024 ఎన్నికలు వచ్చేసరికి బీసీ నామస్మరణ చేశారు జగన్మోహన్ రెడ్డి. ఎలాగూ సంప్రదాయ ఓటు బ్యాంకు ఉంటుందని భావించి అలా చేశారు. కానీ రాజకీయంతో పాటు ఆర్థికంగా ఏమాత్రం సహకారం అందకపోవడంతో రెడ్డి సామాజిక వర్గం మౌనం దాల్చింది. ఎస్సీ సామాజిక వర్గ ఓట్లు చీలిపోయి దారుణ పరాజయం ఎదురైంది. ఇప్పుడు కూడా కుల సమీకరణల ద్వారా రాజకీయాలు చేయాలని చూస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. పవన్ కళ్యాణ్ వెంట కాపు సామాజిక వర్గం ఉందన్న ఆలోచనతో ముద్రగడ పద్మనాభం, చేగొండి హరి రామ జోగయ్య, వంగవీటి మోహన్ రంగా వంటి కుటుంబాలను ఆకర్షించాలని చూస్తున్నారు. ఇప్పటికే ముద్రగడ ఫ్యామిలీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉంది. చేగొండి హరి రామ జోగయ్య వైసీపీకి అనుకూలంగా పావులు కదుపుతున్నారు. వంగవీటి మోహన్ రంగా కుమార్తె ఆశ కిరణ్ ను వైసీపీలోకి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే పేరు మోసిన కుటుంబాలు వైసీపీలోకి వస్తే చాలదు. క్షేత్రస్థాయిలో కాపు సామాజిక వర్గంలో ఆశలు చిగురించే ప్రయత్నాలు జరగాలి. వారి సమస్యల పట్ల జగన్మోహన్ రెడ్డి స్పందించాలి. అంతేతప్ప ప్రముఖుల కుటుంబాలను కాపుల్లో చేర్చితే ఎంత మాత్రం వర్కౌట్ కాదు. 2014లో టిడిపి గెలిచిన తర్వాత ముద్రగడ పద్మనాభం కాపు రిజర్వేషన్ ఉద్యమం లేవనెత్తారు. ఆ సమయంలో కాపులు టిడిపి పట్ల ఆగ్రహంతో ఉండేవారు. అలా వారు వైసిపి వైపు వెళ్లారు. కానీ ఆ పోరాటం చేసిన ముద్రగడ పద్మనాభం 2024 ఎన్నికలకు ముందు వైసీపీలో చేరారు. కానీ ఆ పార్టీని నమ్మలేదు కాపులు. ఇప్పుడు కూడా కాపు ప్రముఖులను నమ్ముకుంటే కంటే.. కాపుల కోసం చేసే ప్రయత్నాలతో పాటు ప్రకటనలు, పోరాటాల వారికి ఆకట్టుకునేలా చేస్తాయి. ఇక తేల్చుకోవాల్సింది జగన్మోహన్ రెడ్డి మాత్రమే.

# బెజవాడ కోకాపేటగా కానూరు

విజయవాడ, జనవరి 3, విజయవాడ శివారు ప్రాంతాలైన కానూరు, పోరంకి ప్రాంతాలు భవిష్యత్తులో కోకాపేట స్థాయికి ఎదుగుతాయన్న అంచనాలు రియల్ ఎస్టేట్ వర్గాలు వేస్తున్నాయి. కానూరు, పోరంకి, తాడిగడప వంటి ప్రాంతాలు ఇప్పుడు ఇన్వెస్టర్ల హాట్ ఫేవరెట్‌గా మారాయి. రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో వేగం పెరగడం, ప్రభుత్వం మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టడంతో ఈ ప్రాంతాల్లో భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. త్వరలోనే ఇక్కడ భారీ ఆకాశహర్మ్యాలు, వాణిజ్య సముదాయాలు వెలుస్తాయన్న అంచనాలతో రియల్ ఎస్టేట్ రంగం కొత్త ఉత్సాహంతో కనిపిస్తోంది. ఇలాంటి అంచనాలు రావడానికి ప్రధాన కారణం ఇక్కడి అద్భుతమైన కనెక్టివిటీ. అమరావతి రాజధాని నగరానికి నేరుగా అనుసంధానించేలా నిర్మిస్తున్న వెస్ట్ బైపాస్ రోడ్డు కీలకంగా మారింది. దీనివల్ల విజయవాడ నగరంతో సంబంధం లేకుండా నేరుగా రాజధాని ప్రాంతానికి, అటు గుంటూరుకు చేరుకునే సౌలభ్యం కలగనుంది. కాస్త ఆలస్యం అయినా మరో రెండేళ్లలో గ్రేటర్ విజయవాడ ప్రతిపాదన కూడా కార్యరూపం దాలుస్తుండటంతో, భవిష్యత్తులో ఇక్కడ అత్యున్నత స్థాయి మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని భా?స్తున్నారు. ఈ అంచనాల ఫలితంగానే గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ ప్రాంతాల్లో ల్యాండ్ డీల్స్ సంఖ్య పెరిగింది. ప్రధాన రోడ్లకు సమీపంలో ఉన్న స్థలాల ధరలు కోట్లలో పలుకుతున్నాయి. గేటెడ్ కమ్యూనిటీ విల్లాలు, లగ్జరీ అపార్ట్‌మెంట్‌ల నిర్మాణం ఊపందుకుంది. బహుళ జాతీయ సంస్థలు తమ కార్యాలయాల కోసం ఇక్కడ స్థలాలను అన్వేషిస్తుండటంతో, రియల్ ఎస్టేట్ వ్యాపారులు కూడా పెద్ద ఎత్తున భూములను సమీకరిస్తున్నారు.

# ఏపీకి ఆర్థిక కష్టాలు

విజయవాడ, జనవరి 3,(భారత శక్తి):

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి రోజురోజుకీ కఠినంగా మారుతోందన్న అభిప్రాయం బలపడుతోంది. 2014 జూన్ 2 న రాష్ట్ర విభజన జరిగినప్పటినుంచి ఇప్పటివరకు పూర్తిస్థాయిలో ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడలేకపోయిందన్నది వాస్తవం. రాజకీయంగా తీవ్రమైన పోటీ ఉండటంతో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పార్టీలు అనేక ఉచిత హామీలు ఇస్తూ వచ్చాయి. అదే సమయంలో ఆదాయ వనరులు బలపడకపోవడం రాష్ట్ర ఖజానాపై తీవ్ర ఒత్తిడిని తీసుకొచ్చింది. విభజన సమయంలోనే ఏపీ భారీ రెవెన్యూ లోటుతో ప్రారంభమైంది. కాగ్ నివేదిక ప్రకారం 2014?15 ఆర్థిక సంవత్సరంలోనే దాదాపు 24,194 కోట్ల రూపాయల లోటు నమోదైంది. ఆ తర్వాత ఆదాయాన్ని తెచ్చే హైదరాబాద్ వంటి మహానగరం లేకపోవడంతో లోటు క్రమంగా పెరుగుతూ వచ్చింది. సంవత్సరానికోసారి ఆదాయానికి, ఖర్చులకు మధ్య అంతరం పెరిగి చివరకు సాధారణ పరిపాలనా అవసరాలకే రుణాలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందిఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం రెండో దశ జీఎస్టీ సంస్కరణల పేరుతో ఈ ఏడాది అక్టోబర్ నుంచి కొత్త స్లాబులు అమల్లోకి తీసుకొచ్చింది. మధ్యతరగతి, దిగువ తరగతికి ఊరట కలిగించాలన్న ఉద్దేశంతో అనేక వస్తువులను జీఎస్టీ పరిధి నుంచి మినహాయించారు. దీని వల్ల రాష్ట్రాలకు వచ్చే ఆదాయం తగ్గిపోయింది. ఏపీకి సుమారు ఎనిమిది వేల కోట్ల రూపాయల వరకు నష్టం వాటిల్లుతుందన్న అంచనాలు అప్పుడే వినిపించాయి. కానీ వాస్తవంగా చూస్తే ఈ ప్రభావం మరింత తీవ్రంగా కనిపిస్తోందని అధికారులు చెబుతున్నారు. గణాంకాలు పరిశీలిస్తే గత ఏడాది అక్టోబర్‌లో జీఎస్టీ ద్వారా రాష్ట్రానికి 2,777 కోట్ల రూపాయలు ఆదాయం రాగా, ఈ ఏడాది అదే నెలలో అది స్పష్టంగా తగ్గింది. అలాగే గత ఏడాది నవంబర్ లో 2,827 కోట్ల రూపాయలు వచ్చిన చోట ఈ ఏడాది నవంబర్‌లో కేవలం 2,697 కోట్ల రూపాయలకే పరిమితమైంది. అంటే సుమారు నాలుగు శాతం కంటే ఎక్కువగా ఆదాయం తగ్గినట్టు లెక్కలు చెబుతున్నాయి. జీఎస్టీ వల్ల రాష్ట్రాలకు వచ్చిన నష్టాన్ని కేంద్రం ఏదో రూపంలో భర్తీ చేయాల్సి ఉన్నా, ఆ దిశగా స్పష్టమైన చర్యలు కనిపించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీకి ఈ దెబ్బ ఎక్కువగా తగిలిందని విశ్లేషకులు అంటున్నారు. గత పదకొండేళ్లలో పరిశ్రమలు, సేవారంగం పెద్దగా ఆదాయాన్ని తీసుకురాలేకపోయాయి. ఇప్పటికీ వ్యవసాయ రంగంపైనే ఎక్కువగా ఆధారపడాల్సిన పరిస్థితి ఉంది. ఇదే సమయంలో ప్రభుత్వంపై ఖర్చుల భారం భారీగా పెరిగింది. సామాజిక పెన్షన్లను నాలుగు వేల రూపాయలకు పెంచి సుమారు 65 లక్షల మందికి చెల్లిస్తున్నారు. ఉచిత బస్సు సౌకర్యం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, రైతులకు అన్నదాతా సుఖీభవ వంటి పథకాలు అమల్లో ఉన్నాయి. వీటితో పాటు ఇతర హామీలు కూడా ఉన్నాయి. ఆదాయం తగ్గి, ఖర్చులు పెరగడంతో అప్పులపై ఆధారపడక తప్పడం లేదు. అమరావతి రాజధాని అభివృద్ధి కోసం కూడా రుణాలు తీసుకోవాల్సి వస్తోంది. మొత్తం మీద రాష్ట్ర ఆర్థిక స్థితి ఆందోళనకరంగా ఉందన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఏపీ ఆర్థిక పరిస్థితిని క్రమబద్ధీకరించడానికి ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటుందో చూడాలి..

# సిద్ధప్పకు కొత్త సెగ

బెంగళూరు, జనవరి 3,(భారత శక్తి):

కర్ణాటక రాజధానిలో యలహంక సమీపంలోని కోగిలు లేఅవుట్ కూల్చివేతలు ఇప్పుడు రాజకీయ రణరంగంగా మారింది. ప్రభుత్వ భూముల్లో దశాబ్దాలుగా వెలసిన ఆక్రమణలను తొలగించాలని ఒకవైపు కోర్టులు, పౌర సమాజం ఒత్తిడి తెస్తుంటే.. మరోవైపు అక్కడ నివసిస్తున్న భారీ ముస్లిం మైనారిటీ వర్గాల ఓటు బ్యాంకును కాపాడుకోవాల్సిన సంకట స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం చిక్కుకుంది.కోగిలు లేఅవుట్‌లో సుమారు 20-30 ఏళ్ల క్రితం ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మించిన వందలాది ఇళ్లను తొలగించడానికి అధికారులు సిద్ధమయ్యారు. అయితే, ఆక్రమణదారులకు ప్రత్యామ్నాయ వసతి లేదా పునరావాసం కల్పించాలన్న ప్రభుత్వ నిర్ణయం కొత్త వివాదానికి తెరలేపింది. అక్రమంగా భూమిని ఆక్రమించిన వారికి ప్రభుత్వ ఖర్చుతో ఇళ్లు కట్టించి ఇవ్వడం ఏంటని అన్ని వర్గాల నుంచి ప్రశ్నలు వస్తున్నాయి. ఆక్రమణదారుల్లో అధిక శాతం ముస్లింలు ఉన్నందుకే ప్రజాధనం ధారబోస్తున్నారని బీజేపీ ఆరోపిస్తోంది.కాంగ్రెస్ పార్టీకి సంప్రదాయకంగా అండగా ఉండే ముస్లిం ఓటు బ్యాంకు ఇక్కడ కీలకంగా మారింది. ఒకవేళ కఠినంగా వ్యవహరించి ఇళ్లను కూల్చివేస్తే ఆ వర్గంలో తీవ్ర వ్యతిరేకత వస్తుందని, అది రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం చూపుతుందని ప్రభుత్వం భయపడుతోంది. కొంత మొత్తం కూల్చివేతలతో తీవ్ర ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటోంది. కాంగ్రెస్ హైకమాండ్ కూడా అసహనం వ్యక్తం చేసింది. దీంతో పునరావాసం కల్పిస్తామని ప్రభుత్వం చెబుతోంది. ఉద్యోగుల కోసం కట్టిన ఇళ్లు ఇవ్వడానికి సిద్ధపడుతోందన్న ఆరోపణలు వస్తున్నాయి.ఈ వ్యవహారంలో సిద్ధరామయ్య ప్రభుత్వం అటు చట్టపరమైన చిక్కులు, ఇటు సామాజిక విమర్శల మధ్య ఇరుక్కుపోయింది. ప్రభుత్వ భూమిని రక్షించాల్సిన బాధ్యత ఉన్నా, సొంత వర్గాల ప్రయోజనాల కోసం నిబంధనలను పక్కన పెడుతున్నారనే ముద్ర పడుతోంది. కేవలం ఒక వర్గానికి మేలు చేసేలా పునరావాస ప్యాకేజీలు ప్రకటిస్తే, భవిష్యత్తులో నగరంలోని మిగిలిన ఆక్రమణల తొలగింపు ప్రభుత్వానికి అసాధ్యంగా మారుతుంది. కోగిలు లేఅవుట్ అంశం కేవలం ఆక్రమణల తొలగింపు సమస్య మాత్రమే కాదు, అది కర్ణాటకలో మారుతున్న రాజకీయ సమీకరణాలకు సంకేతగా మారుతోంది. అనాలోచిత నిర్ణయాలతో సమస్యను సిద్ధరామయ్య మరింత క్లిష్టంగా మార్చుకుంటున్నారు.

# తమిళనాడులోకి సీబీఐ

చెన్నై, జనవరి 3, (భారత శక్తి):

బీజేపీ వచ్చే ముందు సీబీఐ, ఐటీ, ఈడీ వస్తాయని కొంత మంది సెటైర్లు వేస్తూ ఉంటారు. తమిళనాడులో ఈడీ, ఐటీ చాలా కాలంగా ఉన్నాయి. తాజాగా సీబీఐ రంగంలోకి దిగింది. మిగతా రెండు డీఎంకే నేతల సంగతి చూసుకుంటే..సీబీఐ మాత్రం విజయ్ ను గురిపెట్టింది. కానీ అది రాజకీయ సమీకరణాల ఆధారంగానే ఉండనుంది.తమిళనాట రాజకీయ అరంగేట్రం చేసిన దళపతి విజయ్‌కు ఆదిలోనే భారీ సవాలు ఎదురవుతోంది. కరూర్ జిల్లాలో సెప్టెంబర్ 2025లో జరిగిన 'టీవీకే' బహిరంగ సభలో చోటుచేసుకున్న తొక్కిసలాట సంఘటనపై సీబీఐ తన విచారణను వేగవంతం చేసింది. ఈ దుర్ఘటనలో సుమారు 41 మంది మరణించడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ క్రమంలో ఇప్పటికే పార్టీ ముఖ్య నేతలను విచారించిన సీబీఐ, త్వరలోనే స్వయంగా విజయ్‌ను కూడా ప్రశ్నించే అవకాశం ఉందన్న వార్తలు తమిళనాట రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్నాయిగత ఏడాది సెప్టెంబర్ 27న కరూర్ జిల్లాలో విజయ్ నిర్వహించిన భారీ రాజకీయ ర్యాలీలో ఊహించిన దానికంటే ఎక్కువ మంది అభిమానులు తరలివచ్చారు. కేవలం 10 వేల మందికి అనుమతి తీసుకున్న సభకు దాదాపు 25 వేల మందికి పైగా రావడం, సరైన రక్షణ చర్యలు లేకపోవడం వల్లే ఈ భారీ తొక్కిసలాట జరిగిందని పోలీసుల ప్రాథమిక నివేదిక పేర్కొంది. అయితే, ఇది తమ పార్టీ ఎదుగుదలను ఓర్వలేక అధికార పక్షం చేసిన కుట్ర అని టీవీకే ఆరోపించింది. సుప్రీంకోర్టుకు వెళ్లింది. ఈ కేసును నిష్పక్షపాతంగా విచారించాలని సుప్రీంకోర్టు స్వయంగా సీబీఐకి అప్పగించిందిఈ కేసులో భాగంగా తాజాగా టీవీకే పార్టీ జనరల్ సెక్రటరీ బస్సీ ఆనంద్, జాయింట్ సెక్రటరీ నిర్మల్ కుమార్ , కరూర్ జిల్లా కార్యదర్శులను సీబీఐ ఢిల్లీలో మూడు రోజుల పాటు సుదీర్ఘంగా విచారించింది. సభ నిర్వహణలో వైఫల్యాలు, సీసీటీవీ ఫుటేజ్ , వాలంటీర్ల బాధ్యతపై అధికారులు ఆరా తీశారు. అధికారుల వద్ద ఉన్న సమాచారం ప్రకారం, సభకు విజయ్ రావడంలో జరిగిన జాప్యం వల్ల అభిమానులు అసహనానికి లోనై ముందుకు రావడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని భావిస్తున్నారు.విచారణ ముగింపు దశకు చేరుకున్న తరుణంలో, ఈవెంట్ ఆర్గనైజర్‌గా, పార్టీ అధ్యక్షుడిగా విజయ్ బాధ్యతను కూడా సీబీఐ పరిశీలిస్తోంది. పార్టీ నేతల వాంగ్మూలాల ఆధారంగా విజయ్‌కు కూడా సమన్లు జారీ చేసే అవకాశం ఉందనే ఊహాగానాలు గట్టిగా వినిపిస్తున్నాయి. అయితే విజయ్ రాజకీయ వ్యూహాన్ని బట్టి సీబీఐ చర్యలు ఉంటాయని భావిస్తున్నారు. 2026 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా పెట్టుకున్న విజయ్ ముందు ముందు బీజేపీ గండాన్ని దాటాల్సి ఉంది

# కేటీఆర్‌ను కాదని....

హైదరాబాద్, జనవరి 3, (భారత శక్తి):

తెలంగాణలో శీతాకాల అసెంబ్లీ సమావేశాలు మొదలయ్యాయి.. తొలి రోజు సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యారు.. సంతకం పెట్టి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. శాసనసభలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా హరీష్ రావును నియమించారు. తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి కూడా డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా కేసీఆర్ అవకాశం కల్పించారు. శాసనమండలిలో భారత రాష్ట్ర సమితి తరఫున డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా ఎల్ రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిని నియమించారు.. విప్ గా దేశపతి శ్రీనివాస్ ను నియమించారు. భారత రాష్ట్ర సమితి తరఫున ఫ్లోర్ లీడర్ గా మండలిలో సిరికొండ మధుసూదనాచారి కొనసాగుతారు.తాజా నియామకాలలో కెసిఆర్ తన కుమారుడు కేటీఆర్ ను ప్రస్తావించలేదు. పార్టీ వ్యవహారాలను కేటీఆర్ నిర్వహిస్తున్నప్పటికీ.. కెసిఆర్ ఆయన పనితీరు పట్ల అంత సుముఖంగా లేరని కొంతకాలంగా విమర్శలు వినిపిస్తున్నాయి. రాజకీయ విశ్లేషకులు కూడా ఇదే మాట అంటున్నారు. గులాబీ పార్టీ పెద్దతో సన్నిహితంగా ఉండే కొంతమంది వ్యక్తులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. కేటీఆర్ కంటే కూడా పార్టీని హరీష్ రావు సమర్థవంతంగా నడిపించగలుగుతారని.. ఈ విషయం కెసిఆర్ కు గతంలో తెలుసని.. పుత్ర ప్రేమ వల్ల ఆయన కొంతకాలంగా పార్టీ పెత్తనం మొత్తం కేటీఆర్ కు అప్పగించారని.. అయితే తన అంచనాలకు మించిన స్థాయిలో కేటీఆర్ పనిచేయలేకపోతున్నారని.. అందువల్లే శాసనసభలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా హరీష్ రావుకు అవకాశం కల్పించారని ప్రచారం జరుగుతోంది.హరీష్ రావు ను డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా నియమించిన తర్వాత అసెంబ్లీలో పార్టీ వైఖరిని మరింత బలోపేతం చేస్తుందని గులాబీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. శాసనసభలో వ్యూహాలను అమలు చేయడంలో కేటీఆర్ కంటే కూడా హరీష్ రావు మెరుగ్గా పనిచేస్తారని ప్రచారం జరుగుతోంది. హరీష్ రావు కు బాధ్యతలు అప్పగించడం ద్వారా శాసనసభలో పార్టీ పనితీరు మెరుగుపడుతుందని.. బలమైన ప్రతిపక్షంగా భారత రాష్ట్ర సమితి తన పాత్రను పోషిస్తుందని.. గులాబీ పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు.. ఇటీవల కాలంలో కవిత కూడా పార్టీని హైజాక్ చేసే కుట్ర హరీష్ రావు అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఆమె ఆరోపణలకు తగ్గట్టుగానే కేసీఆర్ శాసనసభలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బాధ్యతను హరీష్ రావుకు అప్పగించారు. ఈ ప్రకారం కేటీఆర్ ను కెసిఆర్ పక్కన పెట్టినట్టేనా? త్వరలోనే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యత కూడా హరీష్ రావుకు అప్పగిస్తారా? అనే ప్రశ్నలను రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. మరి దీనిపై గులాబీ నాయకులు ఇంతవరకు పెదవి విప్పలేదు.

## జర్నలిస్టుల సంక్షేమానికి ముందడుగు

ములుగు ప్రజల సంక్షేమం, అభివృద్ధి పథకాల అమలులో ముందుండే తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అభిమానులు, జర్నలిస్టులు సీతక్క చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఏటూరునాగారం ప్రెస్ క్లబ్ అభివృద్ధి కోసం రూ. 35 లక్షల నిధులు కేటాయించినందుకు కృతజ్ఞతగా శనివారం ఏటూరునాగారం మండలకేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనం నిర్మాణం వద్ద పాలాభిషేకం కార్యక్రమాన్ని చేపట్టారు.జర్నలిస్టుల సంక్షేమానికి, ప్రెస్ క్లబ్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి సీతక్క గారు తీసుకున్న నిర్ణయం అభినందనీయమని పలువురు కొనియాడారు ప్రెస్ క్లబ్ ద్వారా జర్నలిస్టులకు మెరుగైన వసతులు, వృత్తి పరమైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ప్రెస్ క్లబ్ సభ్యులు, స్థానిక నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# తెలంగాణలో తగ్గిన రిజిస్ట్రేషన్లు

హైదరాబాద్, జనవరి 3, (భారత శక్తి):

తెలంగాణ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగాన్ని ఆదుకోవడానికి మార్కెట్ విలువల పెంపును నిలిపివేసినా, ఆ రంగం ఇంకా గడ్డు పరిస్థితుల్లోనే ఉంది. 2025-26 ఆర్థిక



సంవత్సరంలో (డిసెంబర్ వరకు) గత ఏడాదితో పోలిస్తే రిజిస్ట్రేషన్ల సంఖ్య సుమారు 50,000 తగ్గింది. గత ఏడాది 13 లక్షల డాక్యుమెంట్లు నమోదు కాగా... ఈసారి 12.50 లక్షలకే పరిమితమయ్యాయి. అయితే... రిజిస్ట్రేషన్లు తగ్గినా ఆదాయం రూ. 11,100 కోట్లకు పెరగడం విశేషం. హోమ్ లోన్ల కోసం రైతులు ఆస్తి విలువను ఎక్కువగా చూపడమే దీనికి కారణం. అయినప్పటికీ, ప్రభుత్వం నిర్దేశించుకున్న రూ. 19,100 కోట్ల వార్షిక ఆదాయ లక్ష్యాన్ని చేరుకోవడం ప్రస్తుతం అధికారులకు పెద్ద సవాలుగా మారింది.తెలంగాణ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగాన్ని తిరిగి బలోపేతం చేసేందుకు మార్కెట్ విలువల సవరణను తాత్కాలికంగా నిలిపివేయడం.. బిల్డర్లలో మనోధైర్యాన్ని నింపేలా సానుకూల నిర్ణయాలు తీసుకోవడం వంటి అనేక చర్యలు చేపట్టింది. అయినప్పటికీ.. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం ఇంకా సంక్షోభం నుండి పూర్తిగా బయటపడలేదని రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ డిపార్ట్ మెంట్ తాజా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో (డిసెంబర్ వరకు) ఆస్తుల రిజిస్ట్రేషన్ల సంఖ్య ఆందోళనకరంగా తగ్గింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది సుమారు 50,000 రిజిస్ట్రేషన్స్ తక్కువగా నమోదయ్యాయి. గత ఏడాది డిసెంబర్ నాటికి 13 లక్షల డాక్యుమెంట్లు నమోదు కాగా.. ఈసారి ఆ సంఖ్య 12.50 లక్షలకు పడిపోయింది. ఇందులో నివాస, వాణిజ్య ప్రాంతాల రిజిస్ట్రేషన్లతో పాటు వివాహ నమోదులు, మ్యుటేషన్లు కూడా ఉన్నాయి.రిజిస్ట్రేషన్ల సంఖ్య తగ్గినప్పటికీ.. ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో స్వల్ప పెరుగుదల కనిపిస్తోంది. గత ఏడాది ఇదే సమయానికి రూ. 10,500 కోట్ల ఆదాయం రాగా.. ఈ ఏడాది రూ. 11,100 కోట్లు సమకూరాయి. అయితే.. ప్రభుత్వం నిర్దేశించుకున్న రూ. 19,100 కోట్ల భారీ ఆదాయ లక్ష్యాన్ని చేరుకోవడం ఇప్పుడు క్లిష్టంగా మారింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మొత్తం రూ. 14,230 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. ప్రస్తుత లక్ష్యాన్ని చేరుకోవాలంటే మిగిలిన మూడు నెలల్లో సుమారు రూ. 7,800 కోట్లు వసూలు చేయాల్సి ఉంటుంది.. ఇది దాదాపు అసాధ్యమని అధికారులు భావిస్తున్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్, మే, సెప్టెంబర్ , నవంబర్ నెలల్లో మాత్రమే రిజిస్ట్రేషన్లు ఆశాజనకంగా సాగాయి. మిగిలిన నెలల్లో వృద్ధి మందగించిందని సర్వేలు చెబుతున్నాయి. ముఖ్యంగా డిసెంబర్ నెలను 'పేలవమైన పనితీరు' ఉన్న నెలగా అధికారులు పేర్కొన్నారు. గత ఏడాది డిసెంబర్‌లో 1.15 లక్షల రిజిస్ట్రేషన్లు జరగ్గా.. ఈ ఏడాది కేవలం 1 లక్ష మాత్రమే నమోదయ్యాయి. దీనికి భిన్నంగా జూలై 2024లో 2 లక్షల రిజిస్ట్రేషన్లు జరగ్గా.. జూలై 2025లో అవి 1.65 లక్షలకు తగ్గిపోయాయి.అమ్మకాలు తగ్గినా ఆదాయం పెరగడానికి ప్రధానంగా రెండు కారణాలు కనిపిస్తున్నాయి. ఒకటి.. ప్రస్తుతం కొనుగోలుదారులు ఎక్కువగా బ్యాంకు రుణాల పై ఆధారపడుతున్నారు. ఎక్కువ లోన్ పొందడం కోసం ఆస్తి విలువను ఎక్కువగా చూపిస్తూ రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. మరో కారణం ఏంటంటే.. హైదరాబాద్ , దాని చుట్టుపక్కల జిల్లాల్లో భూముల ధరలు విపరీతంగా పెరగడం వల్ల.. ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో ఎక్కువ విలువకే రిజిస్ట్రేషన్లు చేయాల్సి వస్తోంది. ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో గత ఏడాది కంటే 20 శాతం అదనపు ఆదాయం వచ్చినా అది పెద్ద విజయమేనని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

# చెన్నమనేని రమేష్‌కు పెన్షన్ ఎలా ఇస్తారు

కరీంనగర్, జనవరి 3,(భారత శక్తి):

బీఆర్ఎస్ నేత, వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ పౌరసత్వ వివాదం మరోమారు తెరపైకి వచ్చింది. భారత పౌరుడు కాదని హైకోర్టు తీర్పునిచ్చినప్పటికీ.. ఆయన మాజీ ఎమ్మెల్యే కోటాలో పెన్షన్ పొందడం వివాదాస్పదమైంది. కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఈ విషయంపై స్పందిస్తూ.. వెంటనే పెన్షన్ నిలిపివేయాలని గతంలో పొందిన ప్రయోజనాలను వెనక్కి తీసుకోవాలని అసెంబ్లీ సెక్రటరీని కోరారు.బీఆర్ఎస్ నేత చెన్నమనేని రమేష్ పౌరసత్వ వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. ఆయన భారత పౌరుడు కాదని, ఎన్నికల్లో పోటీ చేసే సమయంలో జర్మనీ పౌరసత్వాన్ని దాచిపెట్టి మోసానికి పాల్పడ్డారని గతంలోనే హైకోర్టు తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. కోర్టు ఆయనకు రూ.30 లక్షల జరిమానా కూడా విధించింది. అయితే పౌరసత్వం లేదని తేలినప్పటికీ.. రమేష్ ఇప్పటికీ తెలంగాణ అసెంబ్లీ నుంచి నెలకు సుమారు రూ.60 వేలు మాజీ ఎమ్మెల్యే కోటాలో పెన్షన్‌ను పొందుతుండటం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది.

వేములవాడ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఈ అంశంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చెన్నమనేని రమేష్‌కు పెన్షన్ చెల్లింపులను వెంటనే నిలిపివేయాలని ఆయన అసెంబ్లీ సెక్రటరీని కోరారు. ఒక విదేశీయుడికి భారత ప్రభుత్వ నిధుల నుంచి పెన్షన్ ప్రయోజనాలు ఎలా కల్పిస్తారని ఆయన ప్రశ్నించారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రమేష్ పొందిన జీతభత్యాలు, ఇతర ప్రభుత్వ ప్రయోజనాలను కూడా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2024 డిసెంబర్‌లో హైకోర్టు ఇచ్చిన తీర్పును గుర్తు చేస్తూ.. వాస్తవాలను దాచిపెట్టి రమేష్ మోసానికి పాల్పడ్డారని శ్రీనివాస్ ఆరోపించారు.అసెంబ్లీ నిబంధనల ప్రకారం మాజీ ఎమ్మెల్యేలకు పెన్షన్, వైద్య ఖర్చులు వంటి సౌకర్యాలు ఉంటాయి. రమేష్ వేములవాడ నుంచి నాలుగు



సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైనందున.. 2023 డిసెంబర్ నుంచి ఆయనకు భారీగా పెన్షన్ అందుతోంది. దీనిపై ఆది శ్రీనివాస్ స్పందిస్తూ.. 'కోర్టు ఆదేశాల మేరకు ఆయన ఇప్పటికే రూ.30 లక్షల జరిమానా చెల్లించారు. అంటే ఆయన తప్పు చేశారని నిరూపితమైంది. అలాంటి వ్యక్తికి పెన్షన్ ఇవ్వడం ఏమాత్రం సమంజసం కాదు' అని వ్యాఖ్యనించారు. ఒకవేళ అసెంబ్లీ స్పీకర్ లేదా సెక్రటరీ దీనిపై తగిన చర్యలు తీసుకోకపోతే.. తాను మళ్లీ హైకోర్టును ఆశ్రయిస్తానని ఆది శ్రీనివాస్ హెచ్చరించారు.మరోవైపు.. ఈ వ్యవహారంపై న్యాయ నిపుణులు భిన్నమైన అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. రమేష్ భారత పౌరుడు కాదన్నది వాస్తవమని అయితే పెన్షన్ నిలిపివేత లేదా రికవరీపై నిర్ణయం తీసుకునే అధికారం కేవలం లెజిస్లేటివ్ సెక్రటరీకి ఉండదని మాజీ అడ్వొకేట్ జనరల్ కె. రామకృష్ణ రెడ్డి వెల్లడించారు. అసెంబ్లీ స్పీకర్ మాత్రమే దీనిపై తుది నిర్ణయం తీసుకోగలరని చెప్పారు. బాధితులు కోర్టు ద్వారా ఉత్తర్వులు పొందాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు. కోర్టు తీర్పులో జీతభత్యాల రికవరీ గురించి గానీ, పెన్షన్ గురించి గానీ ఎక్కడా ప్రస్తావించలేదని, అందుకే ఆయనకు పెన్షన్ పొందే హక్కు ఉందని రమేష్ వర్గీయులు వాదిస్తున్నారు. కాగా, ప్రభుత్వం, అసెంబ్లీ స్పీకర్ ఈ అంశంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# ఆర్యవైశ్యులకు కూటమి నేతలనుంచి బెదిరింపులు

విజయవాడజనవరి 3,(భారత శక్తి):

రాష్ట్రంలో ఆర్యవైశ్యులపై జరుగుతున్న వరుస దాడులపై మాజీమంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు స్పందించారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఆర్యవైశ్యులపై దాడులు మితిమీరిపోతున్నాయి. రాష్ట్రంలో ఆర్యవైశ్యులు వ్యాపారం చేయనీయకుండా కూటమి నేతలు అడ్డుపడుతున్నారు. మొన్న పొదిలిలో అమానుషంగా అవినాష్, అయన తండ్రిని కొట్టడం, నేడు దర్శిలో గంగ దేవరపల్లిలో ఒక డిపో నిర్వహిస్తున్న సత్యనారాయణ పై వేధింపులు, దశాబ్దాల కాలంగా నిర్వహిస్తున్న రేషన్ డీలర్ సత్యనారాయణ పై వేధింపులు సరైనవి కావని అన్నారు.

కూటమి ప్రభుత్వం వచ్చాక సత్యనారాయణ రేషన్ డీలర్ షిప్ వదులుకోవాలని కూటమి నేతలు బెదిరించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆర్యవైశ్యులు బతకాలంటే భయమేస్తుంది. రేషన్ డీలర్ షిప్ ని వదులుకోకపోతే కిడ్నాప్ చేస్తామని బెదిరింపులు చేసారు. బెదిరింపులకు తాళలేక దేవస్థానంలో రేషన్ డీలర్ సత్యనారాయణ తలదాచుకున్నాడు. దర్శి పోలీసులు కూటమినేతలకు సపోర్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో రోజుకు ఒకచోట ఆర్యవైశ్యులపై దాడి జరుగుతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్యవైశ్యులకు రక్షణ లేదు. కూటమి ప్రభుత్వంలో పని చేస్తున్న ఆర్యవైశ్య మంత్రి ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారు. ఎందుకని ప్రశ్నించడం లేదు. పొదిలి లో ఆర్యవైశ్యులపై దాడి చేసిన ఎస్ఐపై ఎందుకు సస్పెండ్ వైటు వేయలేదు. చంద్రబాబుకి ఆర్యవైశ్యులు అంటే చులకన. కూటమి ప్రభుత్వం కళ్ళు తెరిచి ఆర్యవైశ్యులపై దాడులను ఆపాలి అని డిమాండ్ చేస్తున్నా. ఓ పక్క తెలుగుదేశం నేతలతో ఆర్యవైశ్యులపై దాడులు మరో ప్రక్క అధికారులు పోలీసులతో వేధింపులు ఎదురవుతున్నాయి. ఈ దాడులపై రాష్ట్రవ్యాప్త ఆర్యవైశ్య సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్యవైశ్యులపై దాడులు కనక నిలుపుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్త ఆర్యవైశ్యులమంతా కలిసి తిరుగుబాటు చేస్తామని అన్నారు.

# రాక్ టౌన్ సమస్యల పరిష్కారానికి ఆర్డీవో హామీ కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు




నాగోల్, జనవరి 03 (భారత శక్తి):

రాక్ టౌన్ కాలనీలో ఏళ్లతరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి రెవెన్యూ యంత్రాంగం సానుకూలంగా స్పందించింది. నూతన సంవత్సర సందర్భాన్ని పురస్కరించుకుని శనివారం కందుకూరు (రంగారెడ్డి జిల్లా) ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డిని రాక్ టౌన్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధికి సంబంధించి పలు కీలక అంశాలపై ఆర్డీవో సానుకూల హామీ ఇచ్చారు.

ప్రధాన సమస్యలపై చర్చ

కాలనీ ప్రతినిధులు ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లిన ప్రధాన అంశాలు ఇవే:


మౌలిక సదుపాయాలు: కాలనీలో అధ్వానంగా మారిన అంతర్గత రోడ్ల మరమ్మతులు చేపట్టాలి. డ్రైనేజీ వ్యవస్థ: వర్షాకాలంలో తలెత్తుతున్న డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి.వీధి దీపాలు: కాలనీ వీధుల్లో వెలగని విద్యుత్ దీపాల ఏర్పాటు మరియు సరైన నిర్వహణ చేపట్టాలి."ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, పారదర్శకమైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యం. కాలనీ సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి, త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం:జగదీశ్వర్ రెడ్డి, ఆర్డీవో (కందుకూరు)కార్యాచరణపై ఆశాభావంఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు ఎర్ర వినోద్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లడమే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ఈ భేటీ ద్వారా పెండింగ్‌లో ఉన్న పనులకు త్వరలోనే మోక్షం కలుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో కాలనీ సెక్రటరీ జైపాల్ రెడ్డి, కమిటీ సభ్యులు సంజీవ్ రెడ్డి, సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మరక్షణకు వేదికగా 'స్మార్త విద్వత్సభలు': త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి

బి.ఎన్. రెడ్డి నగర్, జనవరి 03(భారత శక్తి):

సనాతన హిందూ ధర్మంలోని స్మార్త సంప్రదాయాలను, వేద విజ్ఞానాన్ని భావి తరాలకు అందించడంలో విద్వత్సభలు దిక్సూచిలా నిలుస్తాయని త్రిపుర రాష్ట్ర గవర్నర్ శ్రీ నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు. శనివారం బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ సచివాలయ నగర్‌లోని శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ జనార్ధనానంద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన "11వ స్మార్త విద్వత్సభలు – రజతోత్సవ వేడుకలు" అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.



**వేద విజ్ఞానం – సమాజ వికాసం**

ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, వేదాలు, అద్వైత వేదాంతం, యోగ శాస్త్రాలపై ఇటువంటి వేదికల ద్వారా జరిగే చర్చలు సమాజ చైతన్యానికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. పండితులు తమ జ్ఞానాన్ని పంచుకుంటూ, వైదిక కర్మల విశిష్టతను చాటిచెప్పడం అభినందనీయమన్నారు.

**ఘనంగా రజతోత్సవ సంబరాలు**

పది రోజులుగా సాగుతున్న ఈ వేడుకల్లో భాగంగా పండితుల వేద పారాయణాలు, శాస్త్ర చర్చలతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, హయత్ నగర్ తహసీల్దార్ జానకి గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు డాక్టర్ శూలపాణి, ఆలయ చైర్మన్ లక్ష్మయ్య, కాలనీ అధ్యక్షులు సాంబశివరావు, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు బసవయ్య, ప్రధాన కార్యదర్శి నరసరాజు, మంగపతి రావు, మూర్తి, బాబురావు, బాల్ రెడ్డి, శ్రీధర్, సుధీర్, రాజేందర్ రెడ్డి మరియు అధిక సంఖ్యలో భక్తులు, వేద పండితులు పాల్గొన్నారు.

# రామగుండంలో మొదలైన కార్పొరేషన్ ఎన్నికల సందడి. 60, డివిజలతో పెరిగిన ఆశావాహులు.

## అనుకున్నది ఒక్కటి! అయినది ఒక్కటి! అధికార పార్టీ టికెట్ నాకేనంటూ ప్రచారం. కాంగ్రెస్ నాయకులు మొదలైన గుబులు.

గోదావరిఖని : జనవరి 3, (భారత శక్తి):


తెలంగాణ ప్రభుత్వం కార్పొరేషన్ ఎలక్షన్లు ఫిబ్రవరిలో జరుపుతామని తెలపడంతో రామగుండం కార్పొరేషన్ లో మొదలైన రాజకీయ సందడి పోటీ చేయదలుచుకున్న ఆశావాహులు రామగుండం డివిజన్లో ఇప్పటినుండే స్థానిక వార్డు ప్రజలను, కుల సంఘాలను, పెద్దమనుషులను, యువకులను కలుసుకుంటూ ఇప్పటి నుండే చర్చలు జరుపుతున్నారు. రిజర్వేషన్ అనుకూలిస్తే. రామగుండం కార్పొరేషన్ రిజర్వేషన్ అనుకూలిస్తే ఏ డివిజన్ నుండి పోటీ చేయాలంటూ ఇప్పటి నుండే లెక్కలు వేస్తున్నారు . అంతేకాకుండా అభ్యర్థుల గెలుపు సులభతరం అయ్యే డివిజన్ పోటీ చేయాలని, డివిజన్లో రిజర్వేషన్, జనరల్, బీసీ, ఎస్సీ, అవుతుందని అభ్యర్థులంతా ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు.

డివిజన్లో పురుషుల, మహిళ అవుతుందా!

ఆశావాహులు లెక్కలు వేస్తున్నారు. ఒకవేళ రిజర్వేషన్ అనుకూలించకపోతే ,ఏ డివిజన్ నుండి పోటీ చేయాలా! లేదా ఉన్న డివిజన్లో పోటీ చేయాలా అంటూ లెక్క వేయడమే కాకుండా ఆశావాహుల కుల బలం ఎంత ఉంది. తమ స్నేహితులు ఎంతమంది ఉన్నారు. ఇప్పటి నుండే లెక్కలో మునిగారు. డివిజన్లో రిజర్వేషన్ అనుకూలించకపోతే తమ తల్లి, లేదా భార్య బరిలో ఉంటుందని జోరుగా ప్రచారం చేస్తున్నారు. 60 డివిజలతో పెరిగిన ఆశావాహులు. రామగుండం కార్పోరేషన్ 60 డివిజన్ గా ఏర్పడడంతో పెరిగిన ఆశావాహులు ప్రతి డివిజన్ కు ఓటర్లు కనిష్టంగా 2300 నుండి 3000 మూడు వేల వరకు ఉండొచ్చని అంచనాలతో అభ్యర్థులు లెక్కలు వేసుకుంటున్నారు. ఈ డివిజన్ పెరగడంతో కొందరి అభ్యర్థులకు గెలుపు సులభం కావడం, కొంతమంది అభ్యర్థులకు గెలుపు కష్టంగా మారిందని అంటున్నారు. రామగుండం కార్పొరేషన్ 60 డివిజన్లు ఏర్పడడంతో అనుకున్నది ఒక్కటి అయినది ఒక్కటి అన్నట్లు ఉందని అభ్యర్థులు వాపోతున్నారు. తమ బంధువులు, స్నేహితులు, మరియొక డివిజన్లో కలిశారంటూ కొందరు అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా రామగుండం కార్పొరేషన్ ఎలక్షన్లో ఈసారి రసవత్తరంగా ఉంటుందని స్థానికులు అనుకుంటున్నారు. కాంగ్రెస్ నాయకుల్లో మొదలైన గుబులు. రామగుండం కార్పొరేషన్ ఎలక్షన్లు సమీపించడంతో రామగుండం కాంగ్రెస్ నాయకుల్లో గుబులు మొదలైంది. రామగుండం కాంగ్రెస్ నాయకులు చాలా కాలం నుండి పార్టీని పట్టుకున్న వారికి టికెట్ ఇస్తారా! లేదా! ఈ మధ్యకాలంలో వివిధ పార్టీలను వీడి పార్టీలో చేరిన వారికి టికెట్ లభిస్తుందా! అని కొందరు కాంగ్రెస్ నాయకుల కు గుబులు మొదలైంది. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని అధికారం లేనప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వారికి మాత్రమే టిక్కెట్ ఇవ్వాలంటూ పార్టీని వీడి మధ్యలో వచ్చిన పార్టీ టికెట్ ఇవ్వడం సమంజసం కాదని కాంగ్రెస్ నాయకులు చర్చించుకుంటున్నారు

# పోలీసులకు ఐ బొమ్మ రవి చుక్కలు



హైదరాబాద్, జనవరి 3, (భారత శక్తి):

తప్పు చేసి అడ్డంగా దొరికినా.. బొంకి బయటకు రావొచ్చనే ప్లాన్ వేశాడో, లేక ఆధారాలు లేకుండా వీళ్లేం చేస్తారని ఫిక్స్ అయ్యాడో.. మొత్తానికి ఐబొమ్మ రవి తాజాగా మాట్లాడుతున్న తీరు, బాడీ లాంగ్వేజ్ చూస్తున్నవాళ్లంతా షాక్ అవుతున్నారు. తప్పు చేసి పశ్చాత్తాపం కనిపిస్తుందని అంతా అనుకుంటే , తప్పే చేయకుండా మీ ఓవర్ యాక్షన్ ఏంటన్నట్లుగా మీడియా ప్రశ్నలకు రివర్స్‌లో సమాధానాలిస్తున్నాడు ఐబొమ్మ కేసులో పోలీసు విచారణ ఎదుర్కొంటున్న నిందితుడు రవి.విచారణలో భాగంగా పోలీసులు ఏ ప్రశ్నలు అడిగినా తడుముకోకుండా సమాధానం చెబుతున్న ఐబొమ్మ రవి, అడిగిన ప్రశ్నలు మళ్లీ అడిగితే మాత్రం కళ్లు ఉరిమి చూస్తున్నాడట. పైరసీ గుట్టు బయటపడ్డాక , సినీ ప్రముఖులను సైతం ఈ కేసులో ఇరికించడానికి విశ్వప్రయత్నాలు చేసినట్లుగా తెలుస్తోంది. సైబర్ క్రైమ్ డీసీపి ఆధ్వర్యంలో 12రోజులపాటు నిందితుడు రవిని విచారించిన పోలీసులు , రవి ఇచ్చే సమాధానాలకు షాకవ్వాల్సి వస్తోందట. మాటలు మార్చి మార్చి మాట్లాడుతూ, చివరకు పరిచయం ఉన్న స్నేహితులు, బంధువులను సైతం మీరెవరు , ఇప్పుడే చూస్తున్నా అంటూ వింత సమాధానాలతో నట విశ్వరూపం చూపిస్తున్నాడట.ఐబొమ్మ వెబ్ సైట్ ద్వారా కోట్లాది రూపాయలు సంపాదించిన రవి, వెబ్ సైట్స్ పోటీ విపరీతంగా పెరగడంతో , వాటి నుండి తట్టుకునేందుకు పట్టుకోండి చూద్దామంటూ ఫేక్ పోస్టర్ ను క్రియేట్ చేసి, పోలీసులకు సవాలు విరిసినట్లుగా తెలుస్తోంది. సినీ రంగానికి చెందిన కొందరు ప్రముఖులు, బయటి వ్యక్తులతో కలిసి ఇదంతా చేస్తున్నారని నమ్మించే ప్రయత్నం చేసినట్లుగా విచారణలో వెలుగు చూసినట్లు సమాచారం. వీ ఆర్ ఇన్ఫో టెక్ పేరుతో ఐబొమ్మ, బప్పం టీవీలను వెబ్ సైట్ లను రిజిస్టర్ చేసినట్లు గుర్తించిన పోలీసులు ,ఇప్పటికే ఆయా కంపెనీలకు మెయిల్ పంపి అదనపు సమాచారం సేకరిస్తున్నారు. తాను పైరసీ సినిమాలు వెబ్ సైట్ లో పెట్టలేదని, కేవలం ఆయా డొమైన్లకు సర్వీసు మాత్రమే ఇచ్చానంటూ తాజాగా కొత్త రాగం అందుకున్నాడుఐబొమ్మ రవి విచారణలో వ్యవహరిస్తున్న తీరుతో పోలీసులు సైతం ఆశ్చర్యపోతున్నాడు. తనతో కలిసి రూమ్ లో ఉన్న స్నేహితులను సైతం గుర్తించడంలో వీర లెవిల్ లో నటిస్తున్నాడు. రవి స్నేహితులైన అంజయ్య, ప్రహ్లాద్, కాళీ ప్రసాద్ కు మాయమాటలు చెప్పి ,వారి వద్ద ఆధార్ ,పాన్ కార్డులను తీసుకుని ,వాటిని మార్చి నకిలీ పత్రాలు సంపాదించడం, ఫోర్జరీ సంతకాలు చేయడం చేసేవాడు. ఇలా తన పేరు క్రైమ్ సీన్ లో లేకుండా చేసేందుకు అవసరమైన అన్ని అడ్డదారులు తొక్కాడు. ప్రాణ స్నేహితుడైన ప్రహ్లాద్ ను పోలీసులు చూపిస్తే , ఇదే మొదటి సారి చూస్తున్నా, అతనెవరో నాకు తెలియదంటూ బుకాయిస్తున్నాడు. అంతేకాదు ఏకంగా పోలీసులకు సైతం తాను నేరం చేశాననే రుజువుందా, నడిపింది ఐబొమ్మ అనే ఆధారాలు ఉంటే చూపండి అంటూ అడ్డదిడ్డంగా వాదిస్తున్నాడట.

# పత్తి రైతులకు షాక్

అదిలాబాద్, జనవరి 3(భారత శక్తి):

తెలంగాణలో పత్తి సాగుకు పురిటిగడ్డగా పేరొందిన ఆదిలాబాద్ జిల్లాలో పత్తి రైతులు ప్రస్తుతం తీవ్ర సంక్షోభంలో మునిగిపోయారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తాజాగా పత్తి కొనుగోలు ధరలను తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం అన్నదాతల పాలిట పిడుగులా మారింది. నాణ్యత సాకుతో ఇప్పటికే ఇబ్బందులు పెడుతున్న అధికారులు.. ఇప్పుడు క్వింటాల్ పత్తి



ధరపై ఏకంగా యాభై రూపాయలు కోత విధించారు. దీంతో కొత్త ధర 8 వేల 50 రూపాయలుగా నిర్ణయించారు.సిసిఐ అధికారులు ఈ ధర తగ్గింపుకు విచిత్రమైన కారణాలను చూపుతున్నారు. పత్తిలో ఉండే పింజా పొడవు తక్కువగా ఉందని.. అందుకే నాణ్యత లేని పత్తిగా పరిగణించి ధర తగ్గించామని చెబుతున్నారు. ఈ కొత్త ధరలు అమలులోకి రానున్నాయి. అయితే.. పంట సాగు సమయంలో వాతావరణ మార్పులు, అకాల వర్షాల వల్ల పింజా పొడవులో స్వల్ప మార్పులు రావడం సహజమని.. దీనిని సాకుగా చూపి ధర తగ్గించడం అన్యాయమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కేవలం ధర తగ్గింపు మాత్రమే కాకుండా.. కొనుగోలు పరిమితుల్లో కూడా సిసిఐ భారీగా కోత విధించింది. గత ఏడాది ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తిని సేకరించిన సిసిఐ.. ఈసారి ఆ పరిమితిని కేవలం 7 క్వింటాళ్లకు కుదించింది. అంటే ఎకరాకు 5 క్వింటాళ్ల దిగుబడిని రైతులు బహిరంగ మార్కెట్లో దళారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పత్తిలో తేమ 8 నుండి 12 శాతం మించకూడదనే నిబంధన రైతులను వేధిస్తోంది. చలికాలం ప్రభావంతో తేమ సహజంగానే ఎక్కువగా ఉంటుందని.. ఈ నిబంధన వల్ల పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు.ప్రభుత్వం పారదర్శకత కోసం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్ గ్రామీణ ప్రాంత రైతులకు శాపంగా మారింది. స్లాట్ బుకింగ్, రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేయడంతో స్మార్ట్ ఫోన్లు లేని నిరక్షరాస్య రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమోదు ప్రక్రియ తెలియక.. సర్వర్ సమస్యల వల్ల స్లాట్లు దొరక్క రైతులు తమ పంటను మార్కెట్లకు తీసుకురాలేకపోతున్నారు.ఒక ఎకరం పత్తి సాగు చేయడానికి విత్తనాలు, ఎరువులు, కూలీల ఖర్చు కలిపి దాదాపు 30 వేల నుండి 40 వేల రూపాయల వరకు పెట్టుబడి అవుతోంది. కేంద్ర ప్రభుత్వం పత్తి దిగుమతులపై సుంకాలను సడలించడంతో అంతర్జాతీయ మార్కెట్లో ధరలు తగ్గి, దాని ప్రభావం స్థానిక రైతులపై పడింది. అటు బహిరంగ మార్కెట్లో ధర లేక, ఇటు సిసిఐ నిబంధనల వల్ల గిట్టుబాటు ధర దక్కక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జోక్యం చేసుకుని పాత కొనుగోలు పరిమితిని పునరుద్ధరించాలని.. ధర తగ్గింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రైతు సంఘాలు ఐక్యంగా డిమాండ్ చేస్తున్నాయి.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లి జనవరి 3, (భారత శక్తి):

మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకే ప్రధాని నరేంద్ర మోడీ గాంధీ పేరును తొలగించి కొత్త చట్టాన్ని తీసుక వచ్చిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. పాత పథకాన్ని యథావిధిగా కొనసాగించేందుకు బీజేపీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు కృషి చేయాలని, కులం, మతం, ప్రాంతీయ తత్వం పాల పొంగులాంటివని, వాటితో ఎప్పటికి అధికారంలోకి రాలేరని, ప్రజల బాగు కోసం పని చేయాలని సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ఎంజీఎస్ఆర్డీఎస్ పథకానికి సవరణ చేసి కొత్తగా తీసుక వచ్చిన వీబీ–జీ రామ్ పథకం జరిగిన చర్చ సం దర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని తుంగలో తొక్కి కొత్త పథకాన్ని తీసుక వచ్చిందని, ఆరు మాసాల్లో దీనిని అమలు చేయాలనే దర్మార్గమైన ఆలోచన చేసిందన్నారు. 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్రం భరించే విధంగా చట్టం చేశారని, తద్వారా తెలంగాణ రాష్ట్రంపై 1800 కోట్ల రూపాయల భారం పడనున్నదని అన్నారు. 2005 లో ఆనాటి యూపీఏ ప్రభుత్వం సోనియాగాంధీ ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుక వచ్చిందన్నారు. 2009లో ఈ పథకానికి మహాత్మాగాంధి పేరు పెట్టారని అన్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కూలీల వలసలు ఆగాయన్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని వ్యవసాయ కూలీల, ఇతర కూలీలకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరిందన్నారు. ఈ పథకం పేదలకు వరమన్నారు. భార్య భర్తలిద్దరికి ఒకే జాబ్ కార్డుపై ఒకే చోట పని దొరుక తున్నద న్నారు. అలాంటి పథకాన్ని పూర్తిగా ఎత్తి వేసే కుట్రలో భాగంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్రలు పన్నుతున్న దన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుక వచ్చిన మహాత్మాగాంధీ పేరును తీసేయాలనే ఆలోచన చేయడనీ దుర్మార్గ చర్యని దీనిని అసెంబ్లీ సాక్షిగా ఖండిస్తున్నానని అన్నారు. గ డిచిన 12 ఏళ్ల మోడీ పాలనలో ఒక్క కొత్త సంక్షేమ పథకాన్ని తీసుక వచ్చిన పాపాన లేదని, ఉన్న పథకాల ను తుంగలో తొక్కుతు న్నారని ఆరోపించారు. సర్జికల్ స్ట్రయిక్, రామ్ మందిర్ పేరిట రెండుసార్లు అధికారంలోకి వచ్చారని, ఆ విధంగా ఎప్పటి కీ అధికారంలోకి రాలేరని అన్నారు.

# కబ్జా కోరల్లో ఉన్న అటవి భూములు స్వాధీనం చేసుకోవాలి.!

## -గూడులేని గిరిజనులకు పంచాలి.
## -రేణుక అక్షర మహిళా మండలి డిమాండ్



మణుగూరు, జనవరి 03 (భారతశక్తి): అటవీ భూములను కబ్జా చేసి వాటికి పట్టాలు సృష్టించి వక్రమార్గంలో అమ్ముకుంటున్నారని రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ ఆరోపించింది. శనివారం అంబేద్కర్ సెంటర్ లోని రేణుక చౌదరి క్యాంపు కార్యాలయంలో విలేకరులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మణుగూరు మండలంలోని గనిబోయిన గుంపులోని 30 ఎకరాల ఫారెస్ట్ భూమికి పట్టా సృష్టించిన రియల్ మాఫియా వాటిని విక్రయించి లక్షలు తమ ఖాతలో వేసుకుంటున్నారని ఆమె ఆరోపించారు. అటవీ భూమికి దొంగ పట్టా సృష్టించిన వారితో పాటు అందుకు సహకరించిన అటవి అధికారులపై చట్టపరమైన చర్యలు చేపట్టి సదరు భూమిని స్వాధీనం చేసుకోకపోతే సంబంధిత అధికారులను ప్రజా క్షేత్రంలో నిలదీస్తామని ఆమె హెచ్చరించారు. దర్జాగా ఏండ్ల నాటి చెట్లను నరికి ఫోర్ లైన్ రోడ్లు వేసిన పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు సాధారణ ప్రజలను చాలా ఇబ్బందులకు గురి చేశారని ఆమె తెలిపారు. ఇసుక ర్యాంప్ కు దారి ఇచ్చేందుకు అనుమతులున్నాయని చెప్పి గుట్టమల్లారం వద్ద రిజర్వ్ ఫారెస్ట్ భూముల్లోని చెట్లను ఎర్లుతో సహా తొలగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్న చందంగా జిల్లా కలెక్టర్ పేరు చెప్పి గుట్ట మల్లారం వద్ద ఇసుక క్వారీల కోసం మామూళ్ల మత్తులో వేల సంఖ్యలో వృక్షాలు నరికి రోడ్లు వేశారని దుయ్యబట్టారు. కంచె చేనును మేసిన చందంగా అడవిని రక్షించాల్సిన అధికారులే దగ్గరుండి భక్షించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్లు లేని పేదలు కమలాపురం, రాయిగూడెం ఏరియాల్లో సొంత భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకుంటే రిజర్వ్ ఫారెస్ట్ లో ఉందని ఖాళీ చేయించి అమాయకులపై కేసులు పెట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. నిబంధనలు వల్లించే అటవీ అధికారులు కొన్ని వేల చెట్లు తొలిగించి వన్య ప్రాణులకు ఆవాసం లేకుండా చేస్తే కళ్ళున్న కబోధిలా వ్యవహరించారని ఆమె విమర్శించారు. బేస్ క్యాంప్ లు ఏర్పాటు చేసి అదే దారి గుండా వెళ్ళిన ఇసుక లారీల వద్ద రూ. 100 నుండి 200 వసూలు చేసిన అటవీ అధికారులు ఎవరి అనుమతితో వసూలు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు అనుమతులు లేవంటూ... జలపాతాలకు దారి అంటూ మాట మార్చి ప్రజలను పక్కదారి పట్టించి పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. నరికిన చెట్లకు, జలపాతాలకు దారి నిర్మించిన అధికారులకు అనుమతులు ఎక్కడ ఉన్నాయో బహిరంగ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై రాష్ట్ర అటవీ అధికారులను, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ను కలిసి విషయాన్ని వివరించి అడ్డగోలుగా అడవి నరికిన అటవి అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు విశ్రమించేది లేదని హెచ్చరించారు. గనిబోయిన గుంపు లోని 30 ఎకరాల ఫారెస్ట్ పట్టా భూమిని గిరిజన పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. వాటి వెనుక ఎందరు బడా.. బడా.. బాబులున్న ప్రజా క్షేత్రంలో దోషులుగా నిలబెడతామన్నారు. సమస్య పరిష్కారం కాని పక్షంలో మాతో కలిసి వచ్చే రాజకీయ పార్టీలు, కుల, మహిళ సంఘాలతో ఎఫ్ డీ ఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి సీనియర్ నాయకురాలు ఎండి షబానా, కోరి శ్యామల, ఉపాధ్యక్షురాలు బొడ్డు సౌజన్య, రెడ్డిబోయిన రేణుక, దేరంగుల సుజాత, కన్నాపురం వసంత, డాకూరి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ఐడిఓసి ప్రాంగణాన్ని తనిఖీ చేసిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి, జనవరి 03(భారత శక్తి):



జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ శనివారం ఐడిఓసి ఆవరణలో పారిశుధ్య తనిఖీ నిమిత్తం సందర్శించారు. ఈ సందర్భంగా సందర్శకుల పార్కింగ్ స్థలం, ప్రధాన ద్వారం, ప్రధాన ఉద్యానవనం తదితర ప్రాంతాలను పరిశీలించారు.

పరిసరాల పరిశుభ్రత, చెత్త నిర్వహణ, పచ్చదనం సంరక్షణపై అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టరేట్ ఆవరణ శుభ్రమైన వాతావరణం ఉండేలా రోజువారీ పారిశుధ్య చర్యలు క్రమబద్ధంగా చేపట్టాలని, నిరంతర పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు.

అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఐడిఓసి పరిసరాలను ఆదర్శంగా నిలపాలని జిల్లా పాలనాధికారి సూచించారు. ఈ సందర్భంగా అక్కడక్కడ ఖాళీగా ఉన్న స్థలాన్ని గమనించి, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటాలని, వాటి సంరక్షణను ప్రతీ రోజూ పర్యవేక్షించాలని, ఎక్కడా కూడా అపరిశుభ్రంగా ఉండకూడదని, చెత్త చెదారం వెంట వెంటనే తొలగించాలని ఐడిఓసి ప్రాంగణం కలియ తిరుగుతూ ఆయా శాఖలకు కేటాయించిన మొక్కల పెంపకం పై దిశా నిర్దేశం చేశారు. ఈ తనిఖీ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సావిత్రి భాయి పూలే సేవలు చిరస్మరణీయం: వశిష్ఠ విద్యా సంస్థల డైరెక్టర్ వి. సత్యనారాయణ గౌడ్.




ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 03(భారత శక్తి): ప్రముఖ సంఘ సంస్కర్త, బాలికా విద్య కోసం పోరాడిన సావిత్రి భాయి పూలే జీవితం సదా చిరస్మరణీయమని వశిష్ఠ విద్యా సంస్థల డైరెక్టర్ వి. సత్యనారాయణ గౌడ్ అన్నారు. సావిత్రి పూలే జయంతిని పురస్కరించుకొని శనివారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని వశిష్ట డిగ్రీ, జూనియర్ కళాశాలల ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. 18 వ శతాబ్దంలో బాలికలు, మహిళల విద్యా, హక్కుల కోసం కృషి చేశారని కొనియాడారు. ఆమె జీవిత విశేషాలను వివరించారు. అనంతరం డిగ్రీ, జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న మహిళా అధ్యాపకులను సన్మానించారు. కార్యక్రమంలో విద్యా సంస్థల కరెస్పాండెంట్ సరోత్తమ్ రెడ్డి, డిగ్రీ ప్రిన్సిపల్ డాక్టర్ అఖిలేశ్ కుమార్ సింగ్, వైస్ ప్రిన్సిపల్ శశిధర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మహేష్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య?

## విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ?
## ముఖ్య అతిథులుగా హయత్ నగర్ సీఐ నాగరాజు గౌడ్, ఎస్ఐలు?
## దాత చామా రవీందర్ రెడ్డి (సిఎన్ ఆర్ గ్రౌండ్స్) చొరవ అభినందనీయం?



కుంట్లూరు, జనవరి 03:ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల వసతులు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హయత్ నగర్ సీఐ నాగరాజు గౌడ్ పిలుపునిచ్చారు. కుంట్లూరు ప్రాథమిక పాఠశాలలో చామా రవీందర్ రెడ్డి (సిఎన్ ఆర్ క్రికెట్ గ్రౌండ్స్) సహకారంతో విద్యార్థినీ విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సీఐ నాగరాజు గౌడ్, ఎస్ఐలు వెంకట్ రెడ్డి, సంతోష్ కుమార్‌లు విద్యార్థులకు స్వయంగా టై, బెల్టులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి విద్యార్థులే రేపటి భారత పౌరులని, క్రమశిక్షణతో చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని హితవు పలికారు.?దాతల సహకారం స్ఫూర్తిదాయకం: అడ్వకేట్ బాల్ రెడ్డిఅనంతరం అడ్వకేట్ బాల్ రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధిలో దాతల పాత్ర కీలకమని కొనియాడారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి సహకారం అందించిన చామా రవీందర్ రెడ్డిని అభినందించారు. పాఠశాలలోని ఇతర సమస్యల పరిష్కారానికి మరికొంతమంది దాతలు ముందుకు వచ్చి తమ వంతు సాయం అందించాలని ఆయన కోరారు.?ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, శ్రీ లక్ష్మి, ఉపాధ్యాయ బృందం, పూర్వ విద్యార్థులు, సెంట్రల్ అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు చుంచు బాల్ రెడ్డి, జంగయ్య, బాల్ చందర్ గౌడ్, వెంకటేష్ మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు అవసరమైన వస్తువులను అందించిన దాతలకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# న్యాయ విజ్ఞాన సదస్సు

కడప, జనవరి 03(భారత శక్తి):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి ఆదేశానుసారంగా, డాక్టర్ సి.యామిని, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప మరియు సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ సూచనల మేరకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులచే కడప నగరం ఆర్టీసీ కాలనీ నందు 02-01-2026 వ తేదీన "నల్సా (ఆశ-అవగాహన, మద్దతు, సహాయం మరియు చర్య) ప్రామాణిక ఆపరేటింగ్ విధానం ? బాల్య వివాహాలను నిర్మూలించడానికి, 2025, నల్సా పథకములు మొదలగు అంశాలపై న్యాయ విజ్ఞాన సదస్సు మరియు చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 ప్రచార కార్యక్రమాలు" నిర్వహించడం జరిగినది.




ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల గురించి, బాల్య వివాహాల నుండి రక్షించబడిన వారికి మానసిక, సామాజిక మద్దతు అందించడం, నల్సా అనేది బలహీన వర్గాల వారికి ఉచిత న్యాయ సేవలు అందించే సంస్థ. ఆశ ప్రోగ్రామ్ ద్వారా బాల్య వివాహాల నిర్మూలనలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది.

ఈ నల్సా యూనిట్ జిల్లా స్థాయిలో పనిచేస్తూ, చైల్డ్ మ్యారేజ్ ప్రోహిబిషన్ ఆఫీసర్, అంగన్‌వాడీ కార్యకర్తలు, పోలీసులతో కలిసి పనిచేసి, బాలికల హక్కులను కాపాడుతుంది.

ముఖ్య ఉద్దేశ్యాలు:

అవగాహన: బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించడం.

మద్దతు: బాల్య వివాహాల నుండి రక్షించబడిన వారికి మానసిక, సామాజిక మద్దతు అందించడం.

సహాయం: బాధితులకు ఉచిత చట్టపరమైన సలహా, కోర్టులో ప్రాతినిధ్యం, పునరావాసం (విద్య, వృత్తి శిక్షణ) కల్పించడం.

చర్య: ఫిర్యాదులు స్వీకరించడం, చట్టపరమైన చర్యలు తీసుకోవడం, అధికారులతో సమన్వయం చేయడం, లోక్ అదాలత్‌ల ద్వారా పరిష్కారం చూపడం.

ఆశ యొక్క యూనిట్ నిర్మాణం:

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ నేతృత్వంలో ఈ యూనిట్ ఏర్పాటు చేయబడుతుంది. ఇందులో జిల్లా ప్రధాన సెషన్స్ జడ్జి, ఫ్యామిలీ కోర్టు జడ్జి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సభ్యులుగా ఉంటారు.

నల్సా పాత్ర:

నల్సా అనేది బలహీన వర్గాల వారికి ఉచిత న్యాయ సేవలు అందించే సంస్థ. ఆశ ప్రోగ్రామ్ ద్వారా బాల్య వివాహాల నిర్మూలనలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది.

సంక్షిప్తంగా: ఆశ అనేది బాల్య వివాహాల నివారణకు నల్సా ప్రారంభించిన ఒక సమగ్ర కార్యక్రమం, ఇది చట్టపరమైన, సామాజిక, మానసిక సహాయాన్ని అందిస్తూ, బాధితులకు అండగా నిలుస్తుంది. చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 మొదలగంశాలను వివరించారు. ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చు అన్నారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు మనోహర్ మరియు ప్రవీణ్ కుమార్, పారా లీగల్ వాలంటరీలు జేఎల్ శ్రీనివాసరావు, నిర్మల, ఈశ్వరయ్య, ఎన్జీవో లు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# సహజ వ్యవసాయంలో జిల్లాను రాష్ట్రానికే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం.

కడప, జనవరి 3(భారత శక్తి) : సహజ వ్యవసాయంలో వైఎస్ఆర్ కడప జిల్లాను రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకుంటున్నామని రైతు సాధికార సంస్థ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

జాతీయ సహజ వ్యవసాయ మిషన్ (ఔఓఔఈ) కింద శుక్రవారం చెన్నూరులో జరిగిన మండల స్థాయి ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. జూఖీ కడప జిల్లాలో జాతీయ సహజ వ్యవసాయ మిషన్ (నేషనల్ మిషన్ ఆన్ నేచరల్ ఫార్మింగ్ ? ఔఓఔఈ) అమలులో భాగంగా, సహజ వ్యవసాయాన్ని విస్తృతంగా ప్రోత్సహించే లక్ష్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో మండల సమాఖ్య (ఓూ) ప్రత్యేక సమావేశాలు విజయవంతంగా నిర్వహించబడుతున్నాయన్నారు.

ఈ సమావేశాలు ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్ (ంఖఅఔఈ) కార్యక్రమం ఆధ్వర్యంలో, వ్యవసాయ మరియు అనుబంధ శాఖలు (హార్టికల్చర్, పశుసంవర్ధక శాఖ, మత్స్య శాఖ మొదలైనవి) అలాగే ××ూఇఖీఖ (స్వయం సహాయక సంఘాలు)తో సమన్వయంగా నిర్వహిస్తున్నామన్నారు.

ఈ సమావేశాల్లో రైతులకు సహజ వ్యవసాయ విధానాల ప్రాముఖ్యత, రసాయనాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, నేల ఆరోగ్య పరిరక్షణ, పంట వ్యయం తగ్గింపు, లాభదాయక సాగు, జీవామృతం, ఘన జీవామృతం, బీజామృతం, వృక్షసారాల వినియోగం వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు.

అదేవిధంగా, మండల స్థాయిలో అమలు చేయాల్సిన సహజ వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక, రైతుల నమోదు, క్లస్టర్ విధానంలో సాగు, మార్కెటింగ్ అవకాశాలు, మహిళా స్వయం సహాయక సంఘాల పాత్ర, వ్యవసాయ?అనుబంధ శాఖల సహకారం వంటి అంశాలపై చర్చలు నిర్వహించమన్నారు.

ఈ ప్రత్యేక సమావేశాల ద్వారా జిల్లాలో సహజ వ్యవసాయానికి మరింత వేగం చేకూర్చి, రైతుల ఆదాయం పెంపు, పర్యావరణ పరిరక్షణ, వినియోగదారులకు నాణ్యమైన ఆహారం అందించడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ సహాయకులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పెండింగ్ లోవున్న ఆర్ఓబి పనులపై దృష్టి సారించాలి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

వైఎస్ఆర్ కడప జిల్లా, జనవరి 3(భారత శక్తి): జిల్లాలో ఇప్పటివరకూ జిల్లాలో పెండింగ్ కో ఉన్న అన్ని రకాల ఆర్.ఓ.బీ(రోడ్ ఓవర్ బ్రిడ్జి) పనులపై దృష్టి సారించి అందులో భాగంగా చేపట్టే అన్ని రకాల పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు.




శుక్రవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుండి ప్రధానంగా రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణ పనులతో పాటు.. ఆరోగ్యం (ప్రభుత్వ ఆసుపత్రుల సేవలు - ఖఊఅడజఖఊఅ, ఆూఊ, ఆఓఇ),ఎండోవ్‌మెంట్స్ (దేవాలయాల వద్ద సౌకర్యాలు),రెవెన్యూ (ఖీూఖీ సర్వే),రెవెన్యూ (ఈ-లైన్ సర్వే), వ్యవసాయం (యూరియా లభ్యత), వరి సేకరణ,వాహన పోర్టల్ సేవలు,రవాణా శాఖ (ంంచీ), సారథి పోర్టల్ సేవలు,ఫైర్ - ఔౌఅ తదితర అంశాలపై సంబందిత కార్యదర్శులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా చేశారు. ప్రధానంగా జనవరి 2 నుండి 9 వరకు ప్రభుత్వ రాజ ముద్ర, క్యు ఆర్ తో కూడిన పట్టదారు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధుల తో కలసి పక్కగా నిర్వహించాలనీ కలెక్టర్లకు ఆయన సూచించారు.గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే వచ్చే నెల 10 లోపల పూర్తి చేసేలా చూడాలని,అలాగే డాక్యుమెంట్స్ అప్లోడ్ పై కలెక్టర్లు దృష్టి పెట్టాలన్నారు.

ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరితో పాటు రాజంపేట సబ్ కలెక్టర్ భావన, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు హాజరయ్యారు.

సిఎస్ వీసీ ముగిసిన అనంతరం సంబందిత అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సూచనల మేరకు జిల్లాలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో పాటు. ప్రధానంగా రైల్వే మార్గాల పరిధిలో నేషనల్ హైవే అథారిటీ, ఆర్ అండ్ బి శాఖల ఆధ్వర్యంలో ఇప్పటికే ఆమోదం తెలిపిన రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు సంబంధించిన భూసేకరణ పనులు, పర్యావరణ అమతులు తదితర ప్రక్రియలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఏడాది లోపు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. అందుకు సంబంధించి ఆర్‌డబి ఉన్నతాధికారులు సంబందిత రైల్వే అధికారులను సమన్వయం చేసుకుని తరచు సమీక్ష చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ రాజ ముద్ర,క్యు ఆర్ కోడ్ తో కూడిన పట్టదారు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పక్కగా నిర్వహించాలన్నారు.ప్యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలో ఇంకా మ్యాపింగ్ చేయని ఫ్యామిలీ లను త్వరితగతిన మ్యాపింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు.అలాగే రెవెన్యూ అంశాల పై వచ్చే ప్రజాస్పందనలపై, నోటీసులు పై తహశీల్దార్లు,విఆర్వోలు బాధ్యత వహించేలా చూడాలన్నారు.

అలాగే పారదర్శకంగా పిజిఆర్ఎస్ అమలు, రవాణా వ్యవస్థలో ప్రయాణీకులకు సంతృప్తికరమైన సేవలు అందించడం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం, సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన సదుపాయాలు, మాధకద్రవ్యాల నిరోధం, గ్రామవార్డు సచివాలయాల్లో సేవల మెరుగు.. తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై క్రమం తప్పకుండా మీటింగ్స్ నిర్వహించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు చంద్ర మోహన్, సాయి శ్రీ,జాన్ ఐర్విన్,చెన్నయ్య,సీపీవో హజరతయ్య, సంబందిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి




వైఎస్ఆర్ కడప జిల్లా, జనవరి 3(భారత శక్తి): పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలనీ అందుకు తగ్గట్టుగా ప్రత్యేక అధికారులు, ప్రధానోపాధ్యాయులు తమ వంతు మద్దతు విద్యార్థులకు అందచేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్నారు.

సభా భవన్ లో 100 రోజుల యాక్షన్ ప్లాన్‌పై ప్రత్యేక అధికారులు,హెడ్ మాస్టర్లతో రాజంపేట సబ్ కలెక్టర్ భావన తో కలసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వంద రోజులు యాక్షన్ ప్లాన్ ప్రకారం ప్రత్యేక అధికారులు,హెడ్మాస్టర్లు పదో తరగతి విద్యార్థులకు కావలసినటువంటి తోడ్పాటు అందించాలన్నారు.పక్కా ప్రణాళికలో ప్రతి స్కూల్ లో సిలబస్‌ను పూర్తి చేయడం, తక్కువ మార్కులు వచ్చే విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.మన జిల్లాలో మ్యాథ్స్,ఇంగ్లీష్ ,సైన్స్ వంటి సబ్జెక్టుల లో విద్యార్థులు కొంత వెనుకబడి ఉన్నారని టీచర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.గ్రామాల్లో చదివే విద్యార్థినిలు ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు..ప్రతి విద్యార్థి పనితీరును క్షుణ్ణంగా పరిశీలించి, అభ్యాస అంతరాలను గుర్తించి, బలహీనమైన అంశాలపై దృష్టి సారించాలన్నారు.విద్యార్థులకు నిరంతర కౌన్సెలింగ్, ప్రేరణా కార్యక్రమాలు నిర్వహించి వారిని ప్రోత్సహించాలన్నారు. తక్కువ ప్రతిభ కనబరిచే విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి అత్యుత్తమ ఫలితాలు సాధించేలా చేయాలన్నారు.స్పెషల్ క్లాసులు, స్లిప్ టెస్టులు పక్కగా నిర్వహించాలన్నారు.10వ తరగతి పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచి ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు.గ్రామాల్లో పదో తరగతి పరీక్షల కమిటీలను ఏర్పాటు చేసి సెల్ఫ్ హెల్ప్ గ్రూపు లతో మీటింగ్ నిర్వహించి పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచే విధంగా కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో డీఈవో శంశుద్దిన్,ఆర్డీవోలు చంద్ర మోహన్, సాయి శ్రీ,జాన్ ఐర్విన్,చెన్నయ్య, ప్రత్యేక అధికారులు, ప్రధానోపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రి బాయి జన్మదినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు, ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) జనవరి 03: కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సావిత్రి బాయి జన్మదినోత్సవం వేడుకులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జ్యోతి ప్రజ్వలన గావించి సావిత్రి బాయి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. సావిత్రి బాయి పూలే మహిళా విద్యకు నాంది పలికిన మహోన్నత వ్యక్తి అని, కుల వివక్ష, లింగ వివక్షలను ఎదుర్కొని బాలికల విద్య కోసం అహర్నిశలు శ్రమించారని పేర్కొన్నారు. మహిళలు చదువుకుంటే సమాజం ముందుకు సాగుతుందన్న దృఢ నమ్మకంతో ఆమె చేపట్టిన ఉద్యమం నేటి తరం మహిళలకు ఆదర్శమని తెలిపారు.సావిత్రి బాయి పూలే విద్యా రంగంలో చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆమె బాటలో నడుస్తూ మహిళా ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మహిళా ఉపాధ్యాయుల కృషి వల్లే విద్యా రంగం నిరంతరం అభివృద్ధి చెందుతోందని అన్నారు.అనంతరం మహిళా ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో డిఈఓ రాజు, జిల్లా అధికారులు, మహిళా ఉపాధ్యాయులు, విద్యా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల గోడ పత్రికలను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి.

వై ఎస్ ఆర్ కడప,జనవరి 03(భారత శక్తి): రహదారి భద్రత పై అవగాహన కల్పించడం, ప్రమాదాలు తగ్గించడం, హెల్మెట్, సీటు బెల్ట్ వంటి నిబంధనలను పాటించేలా ప్రోత్సహించడం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు .× జిల్లా సచివాలయం లోని బోర్డు రూమ్ నందు రవాణా శాఖ ఆధ్వర్యం లో 2026 జనవరి 1 నుండి జనవరి 31 వరకు నిర్వహించనున్న 37 వ జాతీయ రహదారి భద్రత మహోత్సవాలకుసంబంధించిన గోడపత్రికలను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రవాణా శాఖ ద్వారా 37 వ జాతీయ రహదారి భద్రతా మహోత్సవాలను రోడ్డు ప్రమాదాల నివారణ పై మరియు హెల్మెట్ దారణపై అవగాహన కల్పించేందుకు నిర్వహించడం జరుగుతున్నదన్నారు.నిత్యం జరిగే రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనదారులు 30 శాతం దాకా చనిపోతున్నారని అంచనా కలదని,జిల్లా వ్యాప్తంగా 2020సంవత్సరం లో మొత్తం1175ప్రమాదాలు జరిగి 457 మంది చనిపోగా అందులో కేవలం ద్విచక్ర వాహనాల ద్వారా 359 ప్రమాదాలు జరిగి 176 మంది చనిపోవడం జరిగిందని అందులో హెల్మెట్ ధరించిన వారే అధిక శాతం అని, హెల్మెట్ పెట్టుకుంటే ఏదైనా ప్రమాదం జరిగినా కూడా తలకు గాయం కాకుండా తద్వారా మరణించకుండా బయట పడవచ్చునని కాబట్టి వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. గౌ.సుప్రీంకోర్టు వారు కూడా ద్విచక్రవాహనదారులందరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించే విధంగా చట్టాన్ని అమలు చేయాలని అన్ని రాష్ట్రాలను ఆదేశించడం జరిగిందన్నారు.జాతీయ రహదారి భద్రతా మాసో త్సవాలను పక్కా ప్రణాళిక తో జిల్లాలో నిర్వహించాలని రవాణాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట సబ్ కలెక్టర్ భావన,జిల్లా ఇన్చార్జి జేసి మరియు డిఆర్ఓ విశ్వేశ్వర్ నాయుడు,జిల్లా రవాణా శాఖ అధికారి వీర్రాజు, ఎంబీఏలు విజయభాస్కర్ ప్రసాద్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# కేకేఆర్‌కు బీసీసీఐ ఆదేశాలు

బంగ్లాదేశ్‌లో హిందువులపై వరుస దాడుల నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ ఆటగాడు ముస్తాఫిజుర్ రెహామాన్‌ను ఐపీఎల్ 2026 మినీ వేలంలో రికార్డు ధర రూ.9.2 కోట్లకు కోల్‌కతా నైట్ రైడర్స్ దక్కించుకోవడంపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ కీలక నిరయం తీసుకుంది. ముస్తాఫిజుర్ రెహామాన్‌ను రిలీజ్ చేయాలని బీసీసీఐ తాజాగా కేకేఆర్‌కు ఆదేశాలిచ్చింది. ఈ విషయాన్ని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా ధ్రువీకరించారు.

అయితే గురువారం కూడా ముస్తాఫిజుర్ ఎంపికపై బీసీసీఐ వర్గాలు స్పందించినట్లు వార్తలు వచ్చాయి. బంగ్లాదేశ్ ఆటగాళ్లను ఐపీఎల్‌లో ఆడకుండా నిరోధించడంపై తమకు ప్రభుత్వం నుంచి ఎలాంటి మార్గనిర్దేశకాలు రాలేదని పేర్కొన్నాయి. ఇది తమ చేతుల్లో లేని వ్యవహారమని, దీనిపై ఇంతకుమించి మాట్లాడటానికి ఏమీ లేదని వెల్లడించాయి. రెహమాన్ 2016లో ఐపీఎల్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఇప్పటివరకు 60 మ్యాచ్‌లు ఆడి 65 వికెట్లు తీసుకున్నాడు.

బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (%దీతమ జట్టు ఆడే సిరీస్‌లపై ప్రకటన చేసిన విషయం తెలిసిందే. దౌత్య విభేదాల వేళ భారత్‌తో షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది. భారత్‌తో ఆగస్టు-సెప్టెంబరు మధ్య మూడు వన్డేలు, మూడు టీ20 సిరీస్‌లు ఆడనున్నట్లు తెలిపింది. గత ఏడాది రెండు జట్ల మధ్య సిరీస్‌లు జరగాల్సిఉండగా.. రాజకీయ ఉద్రిక్తతల వల్ల నిరవధికంగా వాయిదా పడ్డాయి. ఈ ఆగస్టు టూర్‌తో అది భర్తీ కానుందని బీసీబీ వెల్లడించింది. అయితే ముస్తాఫిజుర్ రెహామాన్ విషయంలో బీసీసీఐ తీసుకున్న తాజా నిర?యంతో ఈ సిరీస్‌లో టీమ్‌ఇండియా పాల్గొనేది కూడా అనుమానమే.

# ఒకే ఓవర్‌లో ఐదు సిక్స్‌లు..

## ఒక ఫోర్ : పాండ్య హిట్టింగ్ చూశారా

విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా శనివారం రాజ్‌కోట్ వేదికగా బరోడా, విదర్భజట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన విదర్భ జట్టు తొలుత బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన బరోడా నిర?త 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 293 పరుగులు చేసింది. హార్దిక్ పాండ్య సూపర్‌సెంచరీతో (133, 92 బంతుల్లో 8 ఫోర్లు, 11 సిక్స్‌లు) సత్తా చాటాడు. 68 బంతుల్లోనే సెంచరీ చేశాడు. అంతకంటే ముందు వరుసగా ఒకే ఓవర్లో అయిదు సిక్స్‌లు, ఒక ఫోర్ కొట్టాడు. ఆ బౌండరీతోనే సెంచరీ నమోదు చేశాడు. లిస్ట్ ఏ క్రికెట్‌లో పాండ్యకు ఇది తొలి సెంచరీ కావడం గమనార్హం. మిగతా బ్యాటర్లంతా పరుగులు చేయడంలో విఫలమయ్యారు. ఏ ఒక్క బ్యాటర్ కూడా 30 పరుగుల మార్క్‌ను దాటలేకపోయారు. సోలంకీ 26, కృనాల్ పాండ్య 23, షెత్ 21 మాత్రమే ఓ మోస్తరు పరుగులు చేశారు.



విదర్భబౌలర్లలో యశ్ ఠాకూర్ 4, పార్థ్, నచికేత్‌లు తలో 2, ప్రఫుల్ 1 వికెట్ తీసుకున్నారు. అనంతరం ఛేదన ప్రారంభించిన విదర్భ7 ఓవర్లు ముగిసే సమయానికి వికెట్ నష్టపోకుండా 49 పరుగులు చేసింది. క్రీజులో అథర్వ తైడే (15లి), అమన్ (31లి) కొనసాగుతున్నారు. ప్రస్తుతానికి విదర్భకు విజయం సాధించాలంటే 245 పరుగులు అవసరం.




యాషెస్ సిరీస్‌లో భాగంగా అయిదో టెస్ట్ మ్యాచ్ సిడ్నీ వేదికగా ఆదివారం ప్రారంభం కానుంది. ఇటీవలే బోండీ బీచ్‌లో ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సిడ్నీ మైదానం లోపల, వెలుపల భద్రత కట్టుదిట్టం చేశారు. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, సాయుధులైన పోలీసులు గస్తీ కాస్తారని న్యూసౌత్ వేల్స్ పోలీసు కమిషనర్ మాల్ లాన్యోన్ శనివారం తెలిపారు. మెల్‌బోర్న్‌లో నాలుగో టెస్ట్ జరిగిన నేపథ్యంలో తీసుకున్న పటిష్ట చర్యలనే సిడ్నీలోనూ కొనసాగించనున్నారు. పోలీసులు మైదానంతో పాటు, సమీపంలోని పార్క్, రైల్వేస్టేషన్ చుట్టుపక్కల ప్రాంతాల్లో పహారా కాస్తున్నారు.

గత సంవత్సరం డిసెంబర్ 14న ఆస్ట్రేలియాలోని బోండీ బీచ్‌లో కాల్పులు జరిపి 15 మంది మృతికి కారణమైన ఉగ్రవాది నవీద్ అక్రమ్‌పై పోలీసులు 59 అభియోగాలను నమోదు చేశారు. అందులో 15 హత్య కేసులున్నాయి. మరో ఉగ్రవాది సాజిద్ హతం కావడంతో నవీద్ ఒక్కడి పైనే ఈ అభియోగాలను పోలీసులు మోపిన విషయం తెలిసిందే. చనిపోయిన ప్రతిఒక్కరి హత్యకు కారణమంటూ పోలీసులు విడివిడిగా అతడిపై 15 కేసులు నమోదు చేశారు. కాల్పులకు సంబంధించి 40 కేసులు పెట్టారు. పేలుడు పదార్థాలు తదితర నేరాలపై మరో నాలుగు కేసులు నమోదు చేశారు.

అయిదు టెస్ట్ మ్యాచ్‌ల యాషెస్ సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియా ఇప్పటికే సిరీస్‌ను కైవసం చేసుకుంది. ప్రస్తుతం 3-1 ఆధిక్యంలో ఉంది. మెల్‌బోర్న్ టెస్ట్‌లో నాలుగు వికెట్ల తేడాతో ఇంగ్లాండ్ విజయం సాధించింది. చివరి మ్యాచ్‌లోనూ గెలిచి.. సిరీస్‌ను విజయంతో ముగించాలని ఆ జట్టు చూస్తోంది. నాలుగో టెస్ట్ రెండు రోజుల్లోనే ముగిసిన నేపథ్యంలో అయిదో మ్యాచ్ జరగనున్న సిడ్నీలో పిచ్ ఎలా స్పందిస్తుందోనని అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

# టీ20 వరల్డ్ కప్ 2026.. శుభ్‌మన్ గిల్‌ను ఎందుకు ఎంపిక చేయలేదు?: యోగ్‌రాజ్ సింగ్

బీసీసీఐ ఇటీవల టీ20 వరల్డ్ కప్ (2026కు భారతజట్టును ప్రకటించిన విషయం తెలిసిందే. అనూహ్యంగా శుభ్‌మన్ గిల్ వైస్ కెప్టెన్సీతోపాటు, జట్టులో స్థానాన్ని కోల్పోయాడు. దీనిపై టీమ్‌ఇండియామాజీ క్రికెటర్ యోగ్‌రాజ్ సింగ్ స్పందించాడు. గిల్ స్థానంలో తిరిగి అక్షర్‌పటేల్‌కే వైస్ కెప్టెన్ పగ్గాలు అందించారు. న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్ కూడా ఈ జట్టే ఆడనుంది.



'టీ20 జట్టు వైస్ కెప్టెన్‌గా ఉన్న శుభ్‌మన్ గిల్‌ను జట్టులోంచి తొలగించడానికి కారణం ఏంటి? కేవలం 4, 5 ఇన్నింగ్స్‌ల్లో బ్యాటింగ్‌లో విఫలమైనందుకేనా? వంద అవకాశాలిస్తే కేవలం 10 మ్యాచుల్లో మాత్రమే రాణించే క్రికెటర్లు మన దగ్గర చాలామంది ఉన్నారు. వారంతా ఇంకా ఆడుతున్నారు కదా? ' అని యోగ్‌రాజ్ సింగ్ యూట్యూబ్ వేదికగా స్పందించాడు.

'అభిషేక్ శర్మ ఓ రెండు సంవత్సరాల క్రితం జట్టులోకి వచ్చాడు. అతడు ఓ నాలుగు ఇన్నింగ్స్‌ల్లో విఫలమైతే... అతన్ని కూడా జట్టులోంచి తీసివేస్తారా?' అని ప్రశ్నించాడు. ఒకప్పుడు కపిల్‌దేవ్‌కు టీమ్ ఎలా మద్దతుగా నిలిచిందో.. ప్రస్తుతం శుభ్‌మన్‌గిల్‌కు కూడా అలాగే మరిన్ని అవకాశాలివ్వాలని యోగ్‌రాజ్ సింగ్ సూచించాడు. 'మీకో ఉదాహరణ చెబుతాను. బిషన్ సింగ్ బేడీ సారథ్యంలో టీమ్‌ఇండియా పాకిస్థాన్‌లో పర్యటించింది. అప్పుడు కపిల్ దేవ్ అటు బ్యాట్‌తోనూ, ఇటు బంతితోనూ విఫలమయ్యాడు. అయినప్పటికీ బిషన్ సింగ్ బేడీ అతన్ని ఇంగ్లాండ్ టూర్‌కు తీసుకువెళ్లాడు' అని యోగ్‌రాజ్ సింగ్ అన్నాడు.

విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా మరికాసేపట్లో జైపూర్ వేదికగా పంజాబ్, సిక్కిం జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లో పంజాబ్ తరఫున శుభ్‌మన్ గిల్ బరిలోకి దిగనున్నాడు. అయితే ఈ మ్యాచ్‌కు ప్రేక్షకులను మాత్రం అనుమతించడం లేదని తెలుస్తోంది. అలాగే గిల్.. మంగళవారం (జనవరి 6న) గోవాతో జరగనున్న మ్యాచ్‌లోనూ పాల్గొనున్నాడు.

# పీకల్లోతు కష్టాల్లో సిక్కిం..

## 44 పరుగులకే 5 వికెట్లు కోల్పోయిన వైనం

: విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా జైపూర్ వేదికగా పంజాబ్, సిక్కిం జట్లు తలపడుతున్నాయి. తొలుత టాస్ గెలిచిన పంజాబ్ మొదట బౌలింగ్ ఎంచుకుంది. పంజాబ్ తరఫున బరిలోకి దిగిన టీమ్‌ఇండియా బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ విజృంభించడంతో సిక్కిం జట్టు విలవిల్లాడుతోంది. 11 ఓవర్లు ముగిసే సమయానికి ఆ టీం 5 వికెట్లు కోల్పోయి 44 పరుగులు చేసింది. సిక్కిం తొలి రెండు వికెట్లను 10 పరుగుల వద్దే కోల్పోయింది. బ్యాటర్లు అమిత్ (8), ప్రణీశ్ (8), ఆశిష్ (0), క్రాంతి కుమార్ (6), తమాంగ్ (13) బ్యాటింగ్‌లో విఫలమయ్యారు. గురీందర్ సింగ్ (4లి), కెప్టెన్ లీ యోంగ్ లెప్చా (0లి) క్రీజులో ఉన్నారు. పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్ 3, సుఖ్‌దీప్ భజ్వా 2 వికెట్లు తీసుకున్నారు. శుభ్‌మన్ గిల్ ఈ మ్యాచ్‌తో బరిలోకి దిగుతాడని తొలుత వార్తలు వచ్చాయి. కానీ ఫుడ్ పాయిజనింగ్ వల్ల అతడు మ్యాచ్‌కు అందుబాటులో లేడు. దీంతో పంజాబ్ అభిమానులు నిరాశకు గురయ్యారు.



# మళ్లీ మరైన్

దిల్లీ: భారత మహిళల హాకీ జట్టు కోచ్‌గా షూవర్డ్ మరైన్ (నెదర్లాండ్స్) మళ్లీ నియమితుడయ్యాడు. 2020 టోక్యో ఒలింపిక్స్‌లో నాలుగో స్థానంలో నిలిచిన భారత జట్టుకు మరైన్ కోచ్‌గా ఉన్నాడు. తర్వాత పదవీ కాలం పూర్తవడంతో కోచ్‌గా తప్పుకొన్నాడు. గత ఏడాది హరేంద్ర సింగ్ శిక్షణలో భారత జట్టు పేలవ ప్రదర్శన చేసింది. తనదే పైచేయిగా ఉండాలన్న అతడి వ్యవహార శైలి జట్టుపై ప్రతికూల ప్రభావాన్ని చూపించింది. దీంతో డిసెంబర్‌లో హరేంద్ర తన పదవికి రాజీనామా చేశాడు. ఈ నేపథ్యంలో హాకీ ఇండియా మరోసారి మరైన్‌కు కోచ్ బాధ్యతలు అప్పగించింది. "నాలుగున్నర ఏళ్ల తర్వాత తిరిగి భారత జట్టుతో పని చేయబోతుండడం ఎంతో ఆనందాన్ని ఇస్తోంది. రెట్టించిన ఉత్సాహంతో మళ్లీ వచ్చా. ప్రపంచ స్థాయిలో భారత్ తిరిగి పుంజుకోవడానికి నా వంతు కృషి చేస్తాను" అని మరైన్ చెప్పాడు.



రెండుసార్లు (2017, 2021) భారత జట్టు కోచ్‌గా పని చేసిన మరైన్‌కు మథియాస్ విలా (విశ్లేషకుడు), వేన్ లాంబర్ట్ (సాంకేతిక సలహాదారు) మద్దతుగా నిలవనున్నారు. 2020 టోక్యో ఒలింపిక్స్‌లో నాలుగో స్థానంలో నిలిచిన తర్వాత భారత జట్టు.. సంధి దశను ఎదుర్కొంటోంది. అప్పటి కెప్టెన్ రాణి రాంపాల్, సీనియర్లు వందన కటారియా, దీప్ గ్రేస్ ఆటకు వీడ్కోలు పలికారు. 2022 కామన్వెల్త్ క్రీడలు, 2023 ఆసియాక్రీడల్లో కాంస్య పతకాలు అందుకున్నా.. 2024 పారిస్ ఒలింపిక్స్‌కు భారత్ అర్హత సాధించలేకపోయింది. గతేడాది నేషన్స్ కప్‌లో 16 మ్యాచ్‌ల్లో రెండే విజయాలు సాధించింది. మార్చి 8న హైదరాబాద్‌లో ఆరంభమయ్యే ప్రపంచకప్ క్వాలిఫయర్స్‌లో భారత్ మెరుగైన ప్రదర్శన చేసేలా చూడడం మరైన్ తక్షణ కర్తవ్యం.

# 'నెలకు 21 వేలు సంపాదన'.. గిగ్ మోడల్‌ను వెనకేసుకొచ్చిన దీపిందర్ గోయల్

జొమాటో, బ్లింకిట్ సంస్థల వ్యవస్థాపకుడు దీపిందర్ గోయల్ (%ణవవజూఅఅనవతీ +శీఖుశ్రీ%) గిగ్ వర్క్ మోడల్‌ను మరోసారి వెనకేసుకొచ్చారు. వర్కర్ల వేతనం, పని పరిస్థితులపై వరుస పోస్టులు పెట్టారు. ఇటీవల గిగ్ వర్కర్ల సమ్మెలో భాగంగా 10 నిమిషాల డెలివరీ సేవలను రద్దు చేయాలన్న డిమాండ్ వినిపించింది. దీనిపై శుక్రవారం తన ఎక్స్ పోస్ట్‌లో సమర్థించుకున్నారు. తక్కువ వేతనం, సామాజిక భద్రత వంటి అంశాలూ చర్చకు రాగా.. ఆయా అంశాలపై తాజాగా వివరణ ఇస్తూ వరుస పోస్టులు పెట్టారు.

నెలకు రూ.21 వేలు

జొమాటోలో 2025లో డెలివరీ పార్ట్‌నర్ సగటు వేతనం రూ.102గా ఉందని దీపిందర్ పేర్కొన్నారు. 2024లో ఈ మొత్తం రూ.92 ఉండగా.. ఏడాదిలో 10.9 శాతం వృద్ధి నమోదైందని తెలిపారు. డెలివరీ పార్ట్‌నర్లలో చాలామంది నెలలో కొన్ని రోజులు, కొన్ని గంటలు మాత్రమే పనిచేస్తారని చెప్పారు. ఒకవేళ రోజుకు 10 గంటలు చొప్పున నెలలో 26 రోజులు పనిచేసినా ఒక్కో డెలివరీ ఏజెంట్ రూ.26,500 ఆర్జించొచ్చని, అందులోంచి పెట్రోల్, నిర్వహణ ఖర్చులు మినహాయించినా రూ.21వేలు వస్తుందని పేర్కొన్నారు. దీనికి టిప్ అదనం అని చెప్పారు.

ఏడాదికి 38 రోజులే

ఫుల్ టైమ్ వర్క్‌కు ప్రత్యామ్నాయంగా గిగ్ వర్క్ మోడల్ రూపుదిద్దుకుందని దీపిందర్ పేర్కొన్నారు. అధిక పని గంటల ప్రసక్తే ఉండబోదని చెప్పారు. 2025లో డెలివరీ పార్ట్‌నర్లు సగటున 38 రోజులు, రోజుకు, ఏడేసి గంటలు మాత్రమే పనిచేశారని పేర్కొన్నారు. మొత్తం డెలివరీ పార్ట్‌నర్లలో 2.3 శాతం మంది మాత్రమే ఏడాదిలో 250 కంటే ఎక్కువ రోజులు పని చేశారని చెప్పారు. అలాంటప్పుడు పూర్తిస్థాయి ఉద్యోగితో సమానంగా ప్రయోజనాలు, స్థిరమైన వేతనాలు కోరడం ఈ మోడల్‌కు ఏమాత్రం సరిపోదని పేర్కొన్నారు. ఫలానా చోటే పనిచేయాలని గానీ, ఫలానా షిఫ్ట్‌లోనే చేయాలన్న డిమాండ్ కూడా లేదని గుర్తు చేశారు.

గంటకు 16 కిలోమీటర్ల వేగమే

10 నిమిషాల డెలివరీ హామీ వల్ల డెలివరీ ఏజెంట్లు ప్రమాదాల బారిన పడతారన్న వాదనలనూ కొట్టి పారేశారు. ఆర్డర్ చేసిన ప్రదేశం నుంచి బ్లింకిట్ 2 కిలోమీటర్లు దూరం మాత్రమే ఉంటోందని దీపిందర్ పేర్కొన్నారు. దీంతో 8 నిమిషాల్లో డెలివరీ సాధ్యమవుతోందని, ఈ లెక్కన డెలివరీ ఏజెంట్లు ప్రయాణించేది గంటకు సగటున 16 కిలోమీటర్ల వేగంతోనే అని వివరించారు.

రూ.100 కోట్లు ఖర్చు

2025లో డెలివరీ భాగస్వాముల బీమా కోసం జొమాటో, బ్లింకిట్ సంయుక్తంగా రూ.100 కోట్లు పైనే ఖర్చు చేశాయని దీపిందర్ తెలిపారు. ఒక్కో డెలివరీ పార్ట్‌నర్‌కు రూ.10 లక్షల ప్రమాద బీమా కవరేజీ కల్పిస్తున్నట్లు చెప్పారు.

అదనంగా ఇవీ..

మహిళా డెలివరీ ఏజెంట్లకు నెలకు




వేతనంతో కూడిన రెండు విశ్రాంత సెలవులు ఇస్తున్నామని దీపిందర్ తెలిపారు. ట్యాక్స్ ఫైలింగ్‌లో సహకారం, ఎన్‌పీఎస్ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. 95 వేల మంది ట్యాక్స్ ఫైలింగ్ సదుపాయాన్ని వినియోగించగా.. 54 వేల మంది పెన్షన్ స్కీమ్‌కు నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు. ఇన్ని కల్పిస్తున్నా గిగ్ వర్కర్ల పని పరిస్థితుల గురించి ఆందోళన వ్యక్తంచేయడం సమంజసమా? అని దీపిందర్ ప్రశ్నించారు.

## ఆర్‌బీఐ భరోసాం 8% వడ్డీ.. ఈ బాండ్ల గురించి తెలుసా?

ఆర్‌బీఐ రెపో రేటును ఇటీవల తగ్గించడంతో దాదాపు అన్ని బ్యాంకులూ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను తగ్గించేశాయి. ఏ కమర్షియల్ బ్యాంక్ చూసినా 6-6.50 శాతం మించి వడ్డీ ఇవ్వడం లేదు. దీంతో అధిక వడ్డీతో కూడిన పెట్టుబడి సాధనాల కోసం చాలామంది అన్వేషిస్తున్నారు. ముఖ్యంగా రిస్క్ వద్దనుకునేవారికి ఓ స్కీమ్ అందుబాటులో ఉంది. అదే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రవేశపెట్టిన ఫ్లోటింగ్ రేట్ సేవింగ్స్ బాండ్స్, 2020. ఈ బాండ్లపై అధిక వడ్డీతో పాటు ఆర్‌బీఐ భరోసా ఉంటుంది. దీనిపై ప్రస్తుతం ఏటా 8.05 శాతం వడ్డీ చెల్లిస్తున్నారు.

ఫ్లోటింగ్ రేట్ సేవింగ్స్ బాండ్లలో వడ్డీ రేటు ఎల్లప్పుడూ ఒకేవిధంగా ఉండదు. ఆరు నెలలకోసారి మారుతూ ఉంటుంది. చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో ఒకటైన నేషనల్ సేవింగ్స్ స్కీమ్ ()తో ఈ వడ్డీ రేట్లు ముడిపడి ఉంటాయి. NSC వడ్డీ రేటును పెంచితే ఈ బాండ్ల రేటు కూడా పెరుగుతుంది. అలాగే NSC వడ్డీ రేటు తగ్గితే ఈ బాండ్లపై వడ్డీ కూడా తగ్గుతుంది. ఎన్‌ఎస్‌సీ అందించే వడ్డీ రేటు కన్నా 0.35 శాతం ఎక్కువ రేటు ఈ బాండ్లపై లభిస్తుంది. 2026 జనవరి-జూన్ అర్ధ వార్షికానికి 8.05 శాతంగా వడ్డీ రేటును ఆర్‌బీఐ తాజాగా ఖరారు చేసింది. నేషనల్ సేవింగ్స్ స్కీమ్ 7.7 శాతం వడ్డీ రేటు లభిస్తుండగా.. ఆర్‌బీఐ బాండ్లపై 8.05 శాతం వడ్డీ అందుతుంది. ఏడాదికి రెండు సార్లు (జనవరి 1, జులై 1) వడ్డీ మొత్తం మీ ఖాతాలో జమ అవుతుంది.

ఇవి తెలుసుకోండి..

ఆర్‌బీఐ ప్రవేశపెట్టిన ఈ ఫ్లోటింగ్ రేట్ సేవింగ్స్ బాండ్ కాల వ్యవధి ఏడేళ్లు. ఈ బాండ్లలో ముందస్తు ఉపసంహరణకు అవకాశం ఉండదు.




సీనియర్ సిటిజన్లు మాత్రం కనీస లాక్-ఇన్ పీరియడ్ తర్వాత పెనాల్టీతో ముందుగానే డబ్బును విత్‌డ్రా చేసుకోవచ్చు. 60-70 మధ్య వయసున్న వారికి ఆరేళ్లు, 70-80 మధ్య వయసున్న వారికి ఐదేళ్లు, 80 ఏళ్లు దాటిన వారికి నాలుగేళ్ల లాక్-ఇన్ పీరియడ్ ఉంటుంది.

కనిష‘ంగా వెయ్యి రూపాయలతో ఈ బాండ్లను కొనుగోలు చేయొచ్చు. గరిష‘ పరిమితి లేదు. వడ్డీ రేట్లలో హెచ్చుతగ్గులు ఉంటాయి కాబట్టి భవిష్యత్‌లో తగ్గితే రాబడిపై ప్రభావం ఉంటుందని గుర్తుంచుకోవాలి.

ఈ బాండ్లపై వచ్చే వడ్డీపై పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఈ బాండ్లపై రుణ సదుపాయం లేదు. వీటిని ఇతరులకు బదిలీ చేసుకోవడమూ కుదరదు.

ఎక్కువ వడ్డీ ఇచ్చే పథకం అయినా ఏడేళ్ల పాటు డబ్బుతో అవసరం లేదనుకున్నవారు మాత్రమే ఇందులో పెట్టుబడి పెట్టడం మంచిది.

ఫిక్స్‌డ్ డిపాజిట్ల ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్న వారికి ఇది ఉపయోగపడుతుంది.

తక్కువ పన్ను పరిధిలో ఉండి, రిస్క్ లేకుండా పెట్టుబడి చేయాలనుకొనేవారు ఈ మార్గాన్ని ఎంచుకోవచ్చు. ప్రత్యేకించి సీనియర్ సిటిజన్‌లకు ఇది స్థిరమైన ఆదాయ వనరుగా పని చేస్తుంది.

ఆర్‌బీఐ ఆథరైజేషన్ పొందిన ఏదైనా బ్యాంక్ శాఖలో వీటిని కొనుగోలు చేయొచ్చు. ఇందుకోసం కేవైసీ పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది.

బ్యాంక్ వెబ్‌సైట్లు, ఆర్‌బీఐకి చెందిన రిటైల్ డైరెక్ట్ పోర్టల్ నుంచి కూడా ఈ బాండ్లను కొనుగోలు చేయొచ్చు. కాంపౌండింగ్ ప్రయోజనం ఉండదు.

భారత నివాసితులు, హిందూ అవిభాజ్య కుటుంబాలు వీటిని కొనుగోలు చేయొచ్చు. ఎన్నారైలకు అవకాశం లేదు.

ఉదాహరణకు మీరు ఈ బాండ్లలో రూ.లక్ష పెట్టుబడి పెడితే 8.05 శాతం వడ్డీ చొప్పున ప్రతి ఆరు నెలలకు దాదాపు రూ.4 వేలు చొప్పున మీ బ్యాంక్ ఖాతాలో జమ అవుతుంది.


వడ్డీ ఆదాయంపై పన్ను వర్తిస్తుంది. బాండ్ కొనుగోలుదారుడి ఆదాయ శ్లాబు రేటుపై ఇది ఆధారపడి ఉంటుంది. వార్షికాదాయం రూ.10వేలు దాటితే టీడీఎస్ వర్తిస్తుంది. ఫారం 15%+/15ఎ% సమర్పించడం ద్వారా అర్హులైన వారు టీడీఎస్ నుంచి మినహాయింపు పొందొచ్చు.

## సాంకేతిక లోపంతో ఖాతాలో రూ.40 కోట్లు.. నిమిషాల్లో రూ.1.75 కోట్ల లాభం

సాంకేతిక లోపం వల్ల ఓ ట్రేడర్ ఖాతాలో రూ.40 కోట్లు వచ్చి పడ్డాయి. ఆ డబ్బును అతడు స్టాక్స్‌లో పెట్టుబడి పెట్టగా 20 నిమిషాల్లో ఏకంగా రూ.1.75 కోట్ల లాభం వచ్చింది. అయితే అనుకోకుండా అతడి ఖాతాలో జమ అయిన తమ డబ్బుతో ట్రేడర్ లాభాలు పొందినట్లు ఆరోపిస్తూ.. కోటక్ సెక్యూరిటీస్ కోర్టును ఆశ్రయించింది. ఈ కేసులో న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో ఈ వ్యవహారం వైరల్‌గా మారింది.

అసలేమయ్యిందంటే?

2022లో కోటక్ సెక్యూరిటీస్‌లో తలెత్తిన సాంకేతిక లోపం వల్ల ఓ స్టాక్ ట్రేడర్ ఖాతాలో కోటక్‌కు చెందిన రూ.40 కోట్లు జమయ్యాయి. ఈ డబ్బును ట్రేడర్ స్టాక్స్‌లో పెట్టడంతో కేవలం 20 నిమిషాల్లోనే అతడికి రూ.1.75 కోట్ల లాభం వచ్చింది. అనంతరం తమ వ్యవస్థలో తప్పిదాన్ని గుర్తించిన కోటక్ సెక్యూరిటీస్ ట్రేడర్‌ను సంప్రదించడంతో కొంతకాలం తర్వాత అతడు కోటక్ నుంచి జమ అయిన రూ.40 కోట్లను తిరిగి ఇచ్చాడు. అయితే రూ.40 కోట్లతో పాటు వాటిని స్టాక్స్‌లో పెట్టి ఆర్జించిన రూ.1.75



కోట్ల లాభాన్ని కూడా తమకే ఇవ్వాలని కోటక్ డిమాండ్ చేసింది. అందుకు అతడు అంగీకరించకపోవడంతో ఇరువర్గాలు బాంబే హైకోర్టు ను ఆశ్రయించాయి.

దీనిపై ఇటీవల విచారణ జరిపిన న్యాయస్థానం తన స్టాక్ ట్రేడర్ కోటక్ సెక్యూరిటీస్ నుంచి వచ్చిన డబ్బుతో సంపాదించిన రూ. 1.75 కోట్ల లాభం అతడికే చెందుతుందని తీర్పునిచ్చింది. దీనివల్ల సంస్థకు ఎలాంటి నష్టం కలగలేదని.. ఇది అన్యాయంగా సంపాదించిన డబ్బు కూడా కాదని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ట్రేడర్ సొంత రిస్క్‌పై స్టాక్స్‌లో పెట్టినందువల్ల లాభం కూడా అతడికే సొంతమవుతుందని తెలిపింది. విచారణలో భాగంగా ట్రేడర్ తమ డబ్బుతో సంపాదించిన మొత్తాన్ని తమకు ఇచ్చేస్తే అతడికి రూ.50 లక్షలు ఇస్తామని కోటక్ సెక్యూరిటీస్ ఆఫర్ ఇవ్వగా అందుకు అతడు తిరస్కరించాడు. ఈ కేసుపై తదుపరి విచారణను ఫిబ్రవరి 4కు వాయిదా వేస్తున్నట్లు బాంబే హైకోర్టు వెల్లడించింది.

## ఎయిర్, వాటర్ ప్యూరిఫయర్‌లపై 'జీఎస్‌టీ' కోత

దేశంలో కాలుష్య ఇబ్బందులు పెరుగుతున్న నేపథ్యంలో.. కోర్టు సూచనల మేరకు వాటర్, ఎయిర్ ప్యూరిఫయర్‌లపై వస్తు సేవల పన్ను (జీఎస్‌టీ)ని 18% నుంచి 5 శాతానికి తగ్గించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ ప్రతిపాదనను పరిశీలించడానికి కేంద్ర, రాష్ట్రాల ఆర్థిక మంత్రులు సభ్యులుగా ఉన్న జీఎస్‌టీ మండలి వచ్చే 15 రోజుల్లోగా సమావేశమయ్యే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. దిల్లీతో పాటు పలు నగరాల్లో వాయు కాలుష్యం కారణంగా ప్రజారోగ్యానికి చేటు వాటిల్లుతోందనే ఆందోళనలు, కోర్టుల జోక్యం, పరిశ్రమ, రాజకీయ నాయకుల డిమాండ్ నేపథ్యంలో పన్నుల తగ్గింపును ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోనుంది. ఇప్పటివరకు త్రైమాసికానికి ఒకసారి జీఎస్‌టీ మండలి సమావేశమవుతోంది. ఇంతకు ముందు చివరిసారిగా సెప్టెంబరులో మండలి సమావేశం జరిగింది. ప్యూరిఫయర్‌లపై పన్ను తగ్గింపునకు రాష్ట్రాల ఆర్థిక మంత్రుల మధ్య ఏకాభిప్రాయం అవసరమవుతుంది. ఈ ఉత్పత్తులను అత్యవసర వస్తువులుగా వర్గీకరించి, జీఎస్‌టీని 18% నుంచి 5 శాతానికి తగ్గించే అవకాశం ఉందని



తెలుస్తోంది.

గృహ అవసరాల కోసం వినియోగించే కొన్ని పురుగుమందులు, ఎలుకలను చంపడానికి వాడే ఉత్పత్తులపై జీఎస్‌టీని తగ్గించడంపైనా మండలి చర్చించనుంది. వీటిపై ప్రస్తుతం 18% జీఎస్‌టీ ఉంది. ఈ ఉత్పత్తులను కూడా 5% శ్లాబ్‌కు మార్చొచ్చని అంటున్నారు.

ఇదీ నేపథ్యం: దేశంలోని ప్రధాన నగరాల్లో గాలి నాణ్యత క్షీణించడం, సురక్షిత తాగునీరు లభించడం లేదన్న ఆందోళనలతో ఎయిర్, వాటర్ ప్యూరిఫయర్‌లపై జీఎస్‌టీ తగ్గించాలన్న డిమాండ్‌లు పెరిగాయి. పన్ను రేట్ల తగ్గింపు ప్రతిపాదన పరిశీలనకు సాధ్యమైనంత త్వరగా జీఎస్‌టీ మండలి సమావేశాన్ని నిర్వహించాలని కేంద్రాన్ని గత నెల 24న దిల్లీ హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. ఇదే సమయంలో రాజకీయ డిమాండ్‌లు కూడా పెరిగాయి. వాటర్ ప్యూరిఫయర్‌లపై జీఎస్‌టీ తగ్గించాలని దిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ డిమాండ్ చేస్తున్నారు. ఇటీవలి పార్లమెంట్ సమావేశాల్లో కూడా ఈ అంశాన్ని కాంగ్రెస్ లేవనెత్తింది.

## జోరుమీదున్న బంగారం, వెండి.. ధరల్లో మళ్లీ పెరుగుదల!

గతేడాది చివర్లో భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు మళ్లీ పుంజుకున్నాయి. ఈ ఏడాది వరుసగా రెండో రోజూ ధరల్లో పెరుగుదల నమోదైంది. యూఎస్ ఫెడ్ రేటు కోతపై పెరుగుతున్న అంచనాలు, భౌగోళిక రాజకీయ అనిశ్చితుల కారణంగా పసిడి, వెండికి డిమాండ్ పెరిగింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శనివారం (జనవరి 3) ఉదయం 6.30 గంటల సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం స్పాట్ ధర నిన్నటితో పోలిస్తే సుమారు రూ.1150 మేర పెరిగి రూ. 1,36,210కు చేరింది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల వెండి ధర రూ.1060 మేర పెరిగి రూ.1,24,860కు చేరుకుంది. వెండి ధర కూడా భారీగా పెరిగింది. నిన్నటితో పోలిస్తే సుమారు రూ.4100 మేర పెరిగి రూ.2,42,100 వద్ద స్థిరపడింది (ఉనీశ్రీట, ాతిశ్రీలవతీ ఖీజీబివబ నీని ఏజీని 3).



ఎమ్‌సీఎక్స్‌లో శుక్రవారం పసిడి, వెండి ధరలు కూడా ఎగబాకాయి. ఫిబ్రవరి గోల్డ్ ఫ్యూచర్స్ (10 గ్రాములు) ధరలు సుమారు 0.27 శాతం మేర పెరిగి రూ.1,36,173కు చేరింది. మార్చ్ వెండి ఫ్యూచర్స్ ధర కూడా కిలోకు సుమారు రూ.9 వేల మేర పెరిగి రూ.2,35,873 వద్ద స్థిరపడింది. ఇక అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ గోల్డ్ స్పాట్ ధర ప్రస్తుతం 4,332 డాలర్ల వద్ద, వెండి ధర 72 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# ఇది 'మన వరప్రసాద్..' టీమ్.. ఊహించని స్టిల్ ఇచ్చిన చైతన్యరావు



నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ, ఇప్పటికే కొత్త సినిమాలకు సంబంధించి పోస్టర్లు విడుదలయ్యాయి. ఆ పరంపర ఇంకా కొనసాగుతోంది. తాజాగా వివిధ సినిమాలకు సంబంధించి పోస్టర్లను ఆయా చిత్ర బృందాలు పంచుకున్నాయి.

ఇది వరప్రసాద్ టీమ్

అగ్ర కథానాయకుడు చిరంజీవి కీలక పాత్రలో అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'మన శంకర వరప్రసాద్‌గారు'. నయనతార కథానాయిక. వెంకటేశ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈ మూవీ విడుదల కానుంది. చిత్ర ప్రచారంలో భాగంగా వరప్రసాద్ టీమ్ అంటూ పోస్టర్ విడుదలైంది. ఇందులో హర్షవర్ధన్, కేథరిన్, అభినవ గోమఠం తదితరులు చిరంజీవి వెనక నిలబడి ఉన్నారు. మరోవైపు ఓవర్సీస్‌లో టికెట్ బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. యూఎస్‌లో ఇప్పటికే 5వేలకు పైగా టికెట్లు విక్రయమయ్యాయి. సినిమా విడుదలకు 9 రోజుల సమయం మాత్రమే ఉండటంతో ఏపీ, తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాలు చేయనున్నారు. జనవరి 3న రాజమహేంద్రవరంలో మొదలయ్యే ప్రచారం వరుసగా తిరుపతి, నెల్లూరు, విశాఖ, హైదరాబాద్, తాడేపల్లిగూడెం, అనంతపురం, వరంగల్, బెంగళూరుల్లో జరగనుంది. వీటిలోని కొన్ని వేదికల్లో చిరంజీవి పాల్గొంటారని సమాచారం. తిరుపతిలో ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. దీని రన్‌టైమ్ 2 నిమిషాల 30 సెకన్లుగా అనిల్ రావిపూడి తెలిపారు. సినిమా ప్రచారాన్ని మరోస్థాయికి తీసుకెళ్లే అనిల్ రావిపూడి అండ్ టీమ్‌కు ఈ 9 రోజులు నిజంగా ఒక ఛాలెంజ్ అనే చెప్పాలి.

వైవిధ్యమైన పాత్రలో చైతన్యరావు..

తెలుగులో నటుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు చైతన్యరావు. ఇప్పుడు ఆయన కె.క్రాంతి మాధవ్ దర్శకత్వంలో ఓ చిత్రంలో నటిస్తున్నారు. 'దిల్ దియా-ఏ నేక్డ్ ట్రూత్' అనేది ట్యాగ్ లైన్. శ్రియాస్ చిత్రాస్, ఎ.పూర? నాయుడు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై పూర? నాయుడు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ మూవీలో చైతన్యరావు ఫస్ట్ లుక్‌ను దర్శకుడు సందీప్ రెడ్డి వంగా విడుదల చేశారు. యువతను దృష్టిలోపెట్టుకొని, లోతైన భావోద్వేగాలతో కూడిన ప్రేమకథగా దిల్ దియా - ఏ నేక్డ్ ట్రూత్ మూవీ రూపొందుతోంది. ఆధునిక సంబంధాలను నిజాయతీగా, ఎలాంటి ఫిల్టర్ లేకుండా చూపించేలా సినిమాను తీర్చిదిద్దుతున్నట్లు చిత్ర బృందం తెలిపింది.

కమిటీ కుర్రాళ్లు దర్శకుడి నుంచి మరో చిత్రం..

'కమిటీ కుర్రాళ్లు'చిత్రంతో అలరించిన దర్శకుడు యదు వంశీ. బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకున్న ఈ మూవీ అవార్డులను సైతం సొంతం చేసుకుంది. ఇప్పుడు యదు వంశీ మరో కథతో ప్రేక్షకుల ముందుకురాబోతున్నారు. పల్లెటూరి నేపథ్యంలో సాగే ఈ కథను కొత్త నటీనటులతో చేస్తున్నారు. దీనికి సంబంధించి క్యాస్టింగ్ కాల్‌ను టీమ్ ప్రకటించింది.

యాక్షన్ విత్ మైథాలజీ..

మరో వైవిధ్యమైన కథతో ప్రేక్షకుల ముందుకురాబోతున్నారు బెల్లకొండ శ్రీనివాస్. ఆయన కథానాయకుడిగా మహేశ్ చందు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'హైందవ'. సంయుక్త కథానాయిక. శక్తిమంతమైన సేనలు మేల్కొంటే దశావతారాలు రక్షణగా నిలబడతాయి అని క్యాప్షన్ పెట్టారు.


# కామెడీ హీరో నుంచి కంటెంట్ స్టార్‌గా శ్రీవిషు?.. వరుస ప్రాజెక్టులతో ఫుల్ బిజీ షెడ్యూల్



టాలీవుడ్‌లో సహజ నటన, టైమింగ్‌తో నవ్వులు పంచే హీరోలలో శ్రీవిషు? ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. చిన్న చిన్న పాత్రలతో కెరీర్‌ను ప్రారంభించిన ఆయన, క్రమంగా తన టాలెంట్‌ను నిరూపించుకుంటూ హీరోగా నిలదొక్కుకున్నారు. ఓవర్ యాక్షన్‌కు దూరంగా, సహజమైన కామెడీతో ప్రేక్షకులను ఆకట్టుకోవడమే శ్రీవిషు? స్టైల్. అందుకే ఇప్పుడు "శ్రీవిషు? సినిమా అంటే కచ్చితంగా నవ్వులు ఉంటాయి" అనే నమ్మకం ఆడియన్స్‌లో బలంగా ఏర్పడింది. ఇటీవల ఆయన ఖాతాలో పడిన వరుస హిట్లు ఈ బ్రాండ్‌ను మరింత బలపరిచాయి. సామజవరగమన, ఓం భీమ్ బుష్, స్వాగ్, సింగిల్ వంటి సినిమాలు శ్రీవిషు?ను కంటెంట్ బేస్డ్ కామెడీ హీరోగా నిలబెట్టాయి. ముఖ్యంగా 'సింగిల్' విజయం తర్వాత యూత్ ఆడియన్స్‌లో ఆయన క్రేజ్ గణనీయంగా పెరిగింది. ఈ సినిమాతో శ్రీవిషు? కెరీర్ కొత్త గేర్‌లోకి వెళ్లిందనే చెప్పాలి.

ఈ విజయోత్సాహంతో శ్రీవిషు? కొత్త ఏడాదిని కూడా బాక్సాఫీస్ సందడితో ప్రారంభించేందుకు రెడీ అవుతున్నారు. ప్రస్తుతం ఆయన నటిస్తున్న మృత్యుంజయ్, కామ్రేడ్ కళ్యాణ్ చిత్రాలు షూటింగ్ చివరి దశలో ఉన్నాయి. ఈ రెండు సినిమాల్లోనూ శ్రీవిషు? పాత్రలు గతానికి భిన్నంగా ఉంటాయనే టాక్ వినిపిస్తోంది. పాత్రల ఎంపికలో ఎప్పటికప్పుడు కొత్తదనం చూపిస్తున్న శ్రీవిషు?, ఈ సినిమాలతో మరోసారి తన వర్సటిలిటీని చూపించనున్నారని సినీ వర్గాలు అంటున్నాయి. ఇక శ్రీవిషు? కెరీర్‌లో కీలక మైలురాయిగా నిలిచిన 'సామజవరగమన' దర్శకుడు రామ్ అబ్బరాజుతో మరోసారి జతకట్టేందుకు ఆయన సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ ప్రాజెక్ట్ మార్చి నెలలో సెట్స్‌పైకి వెళ్లే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. వీరి కాంబినేషన్‌పై ఇప్పటికే మంచి అంచనాలు ఉండటంతో, రెండో సినిమా కూడా అదే స్థాయిలో వినోదాన్ని అందిస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.

ఇదిలా ఉండగా, శ్రీవిషు లైనప్‌లోకి తాజాగా మరికొన్ని ఆసక్తికర ప్రాజెక్టులు చేరినట్లు టాక్. ఈటీవీ విన్‌లో విడుదలైన 'అనగనగా' తో ప్రశంసలు అందుకున్న దర్శకుడు సన్నీ సంజయ్‌తో ఓ ఫుల్ ఎంటర్‌టైనర్ చేయనున్నారని సమాచారం. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించే అవకాశముందని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. అదేవిధంగా, మరో కొత్త దర్శకుడితో గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో కూడా శ్రీవిషు? సినిమా ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. మొత్తంగా చూస్తే, ప్రస్తుతం శ్రీవిషు? చేతిలో ఏకంగా ఐదు ప్రాజెక్టులు ఉన్నట్లు సమాచారం. కామెడీ టైమింగ్‌ను తన బలంగా మార్చుకుని, కొత్త కథలు, కొత్త దర్శకులతో ముందుకు సాగుతున్న శ్రీవిషు? రాబోయే రోజుల్లో టాలీవుడ్‌లో తన స్థాయిని మరింత పెంచుకునే దిశగా అడుగులు వేస్తున్నాడు.




# రజనీ-కమల్ మూవీ.. యువ డైరెక్టర్‌కు ఛాన్స్

అగ్ర కథానాయకుడు రజనీకాంత్ 173వ చిత్రానికి సంబంధించి బిగ్ అప్‌డేట్ వచ్చింది. ప్రముఖ నటుడు కమల్ హాసన్ నిర్మాణ సారథ్యంలో రానున్న ఈ సినిమా దర్శకత్వ బాధ్యతలు చేపట్టే అవకాశం యువ డైరెక్టర్ శిబి చక్రవర్తికి లభించింది. ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడిస్తూ రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ శనివారం ఓ ఫొటోను షేర్ చేసింది. 'ప్రతి హీరోకు ఓ ఫ్యామిలీ ఉంటుంది' అని రాసుకొచ్చింది.

కమల్ సొంత నిర్మాణసంస్థ రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ పతాకంపై ఈ సినిమాను తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రానికి అనిరుధ్ స్వరాలు సమకూరుస్తున్నారు. 2027 సంక్రాంతికి ఈ మూవీని విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది

అంతకుముందు ఈ సినిమాకు సుందర్.సి దర్శకత్వం వహిస్తున్నట్లు ప్రకటన వెలువడింది. అయితే, అనుకోని కారణాల వల్ల దర్శకత్వ బాధ్యతల నుంచి సుందర్ వైదొలిగారు. దీంతో కొత్త డైరెక్టర్ ఎవరై ఉంటారా? అని ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలోనే రజనీని డైరెక్ట్ చేసే అవకాశం శిబి చక్రవర్తికి లభించింది. ఈ యువ దర్శకుడు 2022లో తీసిన డాన్ తమిళ మూవీ బాక్సాఫీసు వద్ద మంచి విజయాన్ని అందుకుంది.

# హీరోగా మారే ఆలోచన లేదంటున్న అనిల్ రావిపూడి.. 'ఆ ట్రాప్‌లో నేను అస్సలు పడను'

ఫిల్మ్ ఇండస్ట్రీలో ఎవరి సక్సెస్ ఎక్కడ రాసిపెట్టి ఉంటే, అక్కడే వారికి అవకాశాలు లభిస్తాయన్నది తరచూ వినిపించే మాట. హీరోలు కావాలనుకుని ఇండస్ట్రీకి వచ్చి దర్శకులుగా స్థిరపడినవారు ఉన్నట్లే, దర్శకత్వ రంగంలోకి వచ్చి హీరోలుగా మారిన ఉదాహరణలూ ఉన్నాయి. నాని, రాజ్ తరుణ్ లాంటి వారు అసిస్టెంట్ డైరెక్టర్లుగా పని చేసి తర్వాత హీరోలుగా సక్సెస్ సాధించారు. మరోవైపు కొందరు సక్సెస్‌ఫుల్ దర్శకులు కూడా హీరోగా మారాలని ప్రయత్నించి ఆశించిన ఫలితాలు అందుకోలేకపోయిన సందరాలున్నాయి. ఈ నేపథ్యంలో టాలీవుడ్‌లో వరుస హిట్లతో దూసుకెళ్తున్న దర్శకుడు అనిల్ రావిపూడి హీరోగా మారతారా? అన్న ప్రశ్న తరచూ సోషల్ మీడియాలో వినిపిస్తోంది.

ఆయన స్టేజ్‌పై మాట్లాడే తీరు, కామెడీ టైమింగ్, మాస్ పల్స్ చూసి "హీరో మెటీరియల్" అంటూ అభిమానులు కామెంట్స్ చేయడం కొత్త కాదు. అయితే ఈ విషయంపై అనిల్ రావిపూడి ఇచ్చిన సమాధానం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. హీరోగా సినిమా చేయొచ్చుకదా అని అడిగినప్పుడు అనిల్ రావిపూడి చాలా మెచ్యూర్డ్‌గా స్పందించారు. మనమొక క్రాఫ్ట్‌లో టాప్‌లో ఉన్నప్పుడు పక్కదారి పట్టించడానికి ఇలాంటి ప్రలోభాలు వస్తాయి. వాటికి లొంగితే ఇప్పటికే ఉన్న కెరీర్‌కే ప్రమాదం. అందుకే ఆ ట్రాప్‌లో నేను పడను. నాకు హీరోగా మారాలనే ఉద్దేశం ఏమాత్రం లేదు. డైరెక్షన్‌పైనే పూర్తి దృష్టి పెడతాను అని ఆయన స్పష్టంగా చెప్పినట్లు తెలుస్తుంది.టాలీవుడ్‌లో దర్శకుడు రాజమౌళి తర్వాత ఫెయిల్యూర్ లేని ట్రాక్ రికార్డ్ ఉన్న డైరెక్టర్‌గా అనిల్ రావిపూడికి మంచి పేరు ఉంది. ఆ రికార్డును కాపాడుకోవడమే తన ప్రధాన లక్ష్యమని, నటన వైపు వెళ్లి ఫోకస్ డైవర్ట్ చేయాలనే ఆలోచన తనకు లేదని ఆయన మరోసారి క్లారిటీ ఇచ్చారు.

ప్రస్తుతం అనిల్ రావిపూడి పూర్తిగా మెగాస్టార్ చిరంజీవితో తెరకెక్కిస్తున్న 'మన శంకర వర ప్రసాద్ గారు' సినిమాపైనే దృష్టి పెట్టారు.



# ఒత్తిడిని తీసుకోను.. ఇవ్వను

గతేడాది 'తేరే ఇష్క్ మే' చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించింది బాలీవుడ్ నాయిక కృతి సనన్. వైవిధ్యమైన పాత్రలతో ప్రయాణిస్తున్న ఆమె.. ఈ కొత్త ఏడాదిలో తన 20వ చిత్రం 'కాక్‌టెయిల్ 2'తో తెరపై సందడి చేయడానికి ముస్తాబవుతోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కృతి.. బాక్సాఫీస్ ఒత్తిళ్ల గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది. "నేను ఎంచుకునే ప్రతి సినిమా ఒకదానికొకటి భిన్నంగా ఉండాలని అనుకుంటా. నటించిన ప్రతీ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకుల్ని మెప్పిస్తుందని ఆశించకూడదు. ఇలా సినిమాలు, బాక్సాఫీస్ లెక్కల విషయంలో ఆందోళన పడను. మనం చేయగలిగేది కష్టపడి, నిజాయతీగా పనిచేయడమే. మీరు ప్రతి చిత్రానికి వంద శాతం న్యాయం చేయాలి. అంతకు మించి మన చేతుల్లో ఏం లేదు. ఎందుకంటే బాక్సాఫీస్ వద్ద ఒక సినిమాను ప్రభావితం చేయడానికి ఎన్నో అంశాలు ఉంటాయి. కాబట్టి నేను ఆ ఒత్తిడిని తీసుకోకూడదనుకుంటున్నా. నా చిత్రనిర్మాతలకు కూడా ఆ ఒత్తిడిని ఇవ్వను. బదులుగా ఈ ప్రయాణాన్ని ఆస్వాదిస్తాను" అని చెప్పుకొచ్చింది.

# పొట్ట చుట్టూ కొవ్వు అధికంగా చేరి ఇబ్బందులు పడుతున్నారా..? వీటిని తినండి..!

%దీవశ్రీశ్రీఎ ఖీఫ్% ఎ మనలో చాలా మంది పొట్ట చుట్టూ కొవ్వు చేరి అనేక ఇబ్బందులు పడుతున్నారు. పొట్ట చుట్టూ చేరిన కొవ్వు కారణంగా శరీర సౌష్టవం దెబ్బతినడంతో పాటు అనేక అనారోగ్య సమస్యల బారిన పడాల్సి వస్తుంది. పొట్ట చుట్టూ కొవ్వు అధికంగా ఉండడం వల్ల మధుమేహం, గుండె జబ్బులు, థైరాయిడ్ వంటి అనారోగ్య సమస్యలను కూడా ఎదుర్కోవాల్సి వస్తుంది. కనుక పొట్ట చుట్టూ చేరిన కొవ్వును తగ్గించుకోవడం చాలా అవసరం. పొట్ట చుట్టూ చేరిన కొవ్వు తగ్గాలంటే మనం ముందుగా శరీర జీవక్రియలను పెంచే ఆహారాలను. జీర?క్రియను మెరుగుపరిచే ఆహారాలను, కొవ్వు కరిగించే ఆహారాలను తీసుకోవాలి. ఈ ఆహారాల్లో ఉండే ఫైబర్, మంచి కొవ్వులు, ప్రోటీన్లు జీవక్రియను పెంచుతాయి. కొవ్వు నిల్వకు సంబంధించిన హార్మోన్లను నియంత్రిస్తాయి. వీటిలో ఉండే థర్మోజెనిక్ లక్షణాలు క్యాలరీలు ఎక్కువగా బర్న్ అయ్యేలా చేయడంలో సహాయపడతాయి. కనుక మనం కొవ్వును కరిగించే సరైన ఆహారాలను తీసుకోవడం చాలా అవసరం.

పొట్ట చుట్టూ కొవ్వు అధికంగా ఉన్నవారు అవకాడోలను తినడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. దీనిలో ఉండే మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వును కరిగించడంలో సహాయపడతాయి. అవకాడోలను తినడం వల్ల అతిగా తినడం తగ్గుతుంది. పొట్ట నిండుగా ఉంటుంది. కనుక పొట్ట చుట్టూ చేరిన కొవ్వు కరగడంతో పాటు శరీర బరువు కూడా అదుపులో ఉంటుంది. గ్రీన్ టీ శరీరంలో జీవక్రియలను పెంచుతుంది. దీంతో క్యాలరీలు ఎక్కువగా ఖర్చు అవుతాయి. కొవ్వు త్వరగా కరుగుతుంది. ఈ టీ లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు పేరుకుపోయిన కొవ్వు కారణంగా తలెత్తే ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. దీంతో మనం ఆక్సీకరణ ఒత్తిడి కారణంగా వచ్చే అనారోగ్య సమస్యల బారిన పడకుండా ఉంటాం.

పెరుగు..

ప్రోటీన్, ప్రోబయోటిక్స్ తో నిండిన పెరుగును తీసుకోవడం వల్ల పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు కరుగుతుంది. కండరాల ద్రవ్యరాశి తగ్గడంతోపాటు జీరా?శయంలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. జీర?క్రియ మెరుగుపడుతుంది. ఇక ప్రోటీన్, ఫైబర్, అమైనో ఆమ్లాలు ఎక్కువగా ఉండే కినోనోవా రైస్ ను తీసుకోవడం వల్ల పొట్ట చుట్టూ కొవ్వు కరుగుతుంది. దీనిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉండే ఈ ధాన్యాన్ని తీసుకోవడం వల్ల జీవక్రియ మెరుగుపడుతుంది. దీంతో ఉదరంలో కొవ్వు నిల్వలు తగ్గుతాయి. పొట్ట చుట్టూ కొవ్వు ఎక్కువగా ఉన్నవారు మిరపకాయలను తీసుకోవడం మంచిది. దీనిలో ఉండే కాప్సైసిన్ థర్మోజెనిసిస్ ను పెంచుతుంది. దీంతో విశ్రాంతి సమయంలో కూడా క్యాలరీలు ఎక్కువగా బర్న్ అవుతాయి. ఆకలి కూడా తగ్గుతుంది.




బెర్రీ పండ్లు..

బ్లూబెర్రీ, రాస్ప్బెర్రీస్, స్ట్రాబెర్రీలను తీసుకోవడం వల్ల కూడా పొట్ట చుట్టూ కొవ్వు కరుగుతుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. ఇవి కొవ్వును కరిగించడంలో సహాయపడతాయి. ప్రోటీన్ ఎక్కువగా ఉండే గుడ్డు కూడా పొట్ట చుట్టూ కొవ్వును కరిగించడంలో మనకు దోహదపడుతుంది. అల్పాహారంలో భాగంగా ఉదయంపూట గుడ్డును తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో మనం తీసుకునే ఆహార పరిమాణం తగ్గుతుంది. అంతేకాకుండా గుడ్డును తీసుకోవడం వల్ల మొత్తం ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. పాలకూర, కాలే, ఇతర ఆకుకూరలను తీసుకోవడం వల్ల జీవక్రియ మెరుగుపడుతుంది. వీటిలో క్యాలరీలు కూడా తక్కువగా, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల కొవ్వు నిల్వలు తగ్గడంతో పాటు ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుంది. ఇలా ఫైబర్, ప్రోటీన్, పోషకాలు ఎక్కువగా క్యాలరీలు తక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల పొట్ట చుట్టూ కొవ్వు వేగంగా కరుగుతుంది. శరీర బరువు అదుపులో ఉంటుంది. ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల శరీర మొత్తం ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

# యాపిల్ పండును రోజుకు ఒకటి తింటే ఇన్ని లాభాలు ఉన్నాయా..?

అత్యంత ప్రాచుర్యం పొందిన, ప్రకాశవంతమైన పండ్లల్లో ఆపిల్ కూడా ఒకటి. వివిధ రకాల ఆపిల్స్ ను అన్ని కాలాల్లో మార్కెట్ లో అమ్ముతూ ఉంటారు. రోజూ ఒక ఆపిల్ ను తీసుకోవడం వల్ల



వైద్యుడి దగ్గరకు వెళ్లవలిసిన అవసరమే లేదన్న నానుడి కూడా మనందరికీ తెలిసిందే. ఆపిల్స్ ను తీసుకోవడం వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. వీటిలో విటమిన్ సి, ఫైబర్, ఖనిజాలతో పాటు అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. వీటిలో క్యాలరీలు కూడా తక్కువగా ఉంటాయి. కనుక ఆపిల్స్ ను తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. రోజువారీ ఆహారంలో భాగంగా ఆపిల్స్ ను తీసుకోవడం వల్ల మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి వైద్యులు వివరిస్తున్నారు.

బరువు తగ్గేందుకు..

ఆపిల్ పండులో ఫైబర్, నీరు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి ఆకలిని నియంత్రిస్తుంది. వీటిని తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. అధిక ఆహారాన్ని, చిరుతిళ్లను తీసుకోవాలనే కోరిక కూడా తగ్గుతుంది. దీంతో మన శరీర బరువు అదుపులో ఉంటుంది. అయితే ఆపిల్ జ్యూస్, ప్యూరీ వంటి వాటి కంటే పూర్తి ఆపిల్ ను తీసుకున్నప్పుడే మనకు ప్రయోజనం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఆపిల్ లో ఫైబర్ తో పాటు క్వెర్సిటిన్, ఎపికాటెచిన్ అనే ఫినోలిక్ రసాయన ఆమ్లాలు ఉంటాయి. ఇవి ధమనుల గోడలపై కొలెస్ట్రాల్ పేరుకుపోకుండా కాపాడతాయి. దీంతో రక్తప్రసరణ సాఫీగా సాగుతుంది. గుండెపై ఒత్తిడి తగ్గడంతో పాటు గుండె ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుంది.

పిత్తాశయంలో రాళ్లు ఉంటే..

పిత్తాశయంలోని పిత్తం, అధిక కొలెస్ట్రాల్ కారణంగా పిత్తాశయంలో రాళు ఏర్పడతాయి. ఆపిల్స్ ను తీసుకోవడం వల్ల పిత్తాశయంలో రాళ్లు ఏర్పడడాన్ని నివారించవచ్చు. ఆపిల్స్ లో ఉండే ఫైబర్ శరీర బరువును అదుపులో ఉంచడంతో పాటు కొలెస్ట్రాల్ స్థాయిలను కూడా అదుపులో ఉంచుతుంది. తద్వారా పిత్తాశయంలో రాళ్లు ఏర్పడకుండా ఉంటాయి. ఆపిల్స్ లో ఫైబర్ అధికంగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల ప్రేగులల్లో కదలికలు ఎక్కువగా ఉంటాయి. దీంతో మలబద్దకం వంటి సమస్యలు తగ్గుతాయి. విరేచనాలను తగ్గించడంలో కూడా ఆపిల్ మనకు సహాయపడుతుంది. ఆపిల్స్ ను తీసుకోవడం వల్ల పెద్ద ప్రేగు ఆరోగ్యం మెరుగుపడుతుంది. జీర?క్రియ సాఫీగా సాగుతుంది. ఆపిల్స్ లో పాలీశాకరైడ్ పెక్టిన్ ఉంటుంది. ఇది శరీరం నుండి విష పదార్థాలను, చెడు కొలెస్ట్రాల్ ను బయటకు పంపించడంలో సహాయపడుతుంది.

లివర్ ఆరోగ్యానికి..

ఆపిల్స్ ను తీసుకోవడం వల్ల కాలేయంలో డిటాక్సిఫికేషన్ ప్రక్రియ వేగవంతం అవుతుంది. ఆపిల్స్ లో మాలిక్ యాసిడ్ ఉంటుంది. ఇది శరీరం నుండి వ్యర్థాలను, కాలుష్య కారకాలను సహజంగా బయటకు పంపించడంలో సహాయపడుతుంది. ఆపిల్స్ లో క్వెర్సెటిన్ అనే యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది. శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో ఇది ఎంతగానో దోహదపడుతుందని ఇటీవలి అధ్యయనాలు చెబుతున్నాయి. అంతేకాకుండా ఒత్తిడితో బాధపడేటప్పుడు ఆపిల్ ను తీసుకోవడం వల్ల ఎంతో ప్రయోజనం కలుగుతుందని వైద్యులు చెబుతున్నారు. ఆపిల్స్ ను తీసుకోవడం వల్ల మెదడు ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. దీంతో మెదడు ఆరోగ్యం దెబ్బతినకుండా ఉండడంతో పాటు నరాల ఆరోగ్యం కూడా దెబ్బతినకుండా ఉంటుంది. ఇలా అనేక రకాలుగా ఆపిల్స్ మన ఆరోగ్యానికి మేలు చేస్తాయని వీటిని రోజూ తీసుకోవడం వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని వైద్యులు తెలియజేస్తున్నారు.

# వైట్ బ్రెడ్ వర్సెస్ బ్రౌన్ బ్రెడ్.. రెండింటిలో ఆరోగ్యానికి ఏది మంచిది..?





మనం ఆహారంగా తీసుకునే వాటిల్లో బ్రెడ్ కూడా ఒకటి. ఎన్నో ఏళ్లుగా దీనిని మనం ఆహారంగా తీసుకుంటున్నాం. చాలా మంది ఉదయం పూట టీ తో దీనిని తీసుకుంటూ ఉంటారు. అలాగే జలుబు, జ్వరం వంటి చిన్న చిన్న సమస్యలతో బాధపడేటప్పుడు కూడా సులభంగా జీర?మవుతుందని బ్రెడ్ ను పాలతో తీసుకుంటూ ఉంటారు. అలాగే శాండ్‌విచ్, బ్రెడ్ ఆమ్లెట్, బ్రెడ్ అండ్ జామ్ ఇలా వివిధ రకాలుగా కూడా బ్రెడ్ ను ఆహారంలో భాగంగా తీసుకుంటున్నాం. ఈ బ్రెడ్ మనకు మార్కెట్ లో వివిధ రుచుల్లో లభిస్తూ ఉంటుంది. మనకు ఎక్కువగా అందుబాటులో ఉండేవి వైట్ బ్రెడ్, బ్రౌన్ బ్రెడ్. ఈ రెండు రకాల బ్రెడ్ ల మధ్య పోటీ ఎప్పుడూ ఉంటుందని చెప్పవచ్చు. అలాగే వైట్ బ్రెడ్, బ్రౌన్ బ్రెడ్ లలో ఏది మంచిది.. దేనిని తీసుకోవాలి.. అని ప్రజలకు ఎప్పుడూ సందేహం ఉంటుంది. అయితే ఇందుకు పోషకాహార నిపుణులు స్పష్టతను ఇచ్చారు.

బ్రౌన్ బ్రెడ్‌లోనే పోషకాలు ఎక్కువ..

వైట్ బ్రెడ్ కంటే బ్రౌన్ బ్రెడ్ ఆరోగ్యకరమైనదని వారు చెబుతున్నారు. గోధుమలు, హెూల్ గ్రెయిన్స్ తో చేసిన బ్రౌన్ బ్రెడ్ ను తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. అయితే బ్రౌన్ బ్రెడ్ ఆరోగ్యానికి మేలు చేసేదే అయినప్పటికీ కేవలం రంగును చూసి మాత్రమే ఆరోగ్యానికి మంచిదని భావించకూడదు. మార్కెట్ లో బ్రౌన్ బ్రెడ్ అని నకిలీ బ్రెడ్ లను కూడా అమ్ముతూ ఉంటారు. కనుక బ్రౌన్ బ్రెడ్ ను కొనుగోలు చేసేటప్పుడు కూడా వివిధ అంశాలను గుర్తించుకుని కొనుగోలు చేయాలని వారు చెబుతున్నారు. వైట్ బ్రెడ్ ను మైదా పిండితో తయారు చేస్తారు. దీనిలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ చాలా తక్కువ మోతాదులో ఉంటాయి. ఇక బ్రౌన్ బ్రెడ్ గోధుమ రంగులో కనబడడానికి కారామెల్ రంగును వాడుతూ ఉంటారు. ఇలా తయారు చేసిన బ్రెడ్ మంచిది కాదు. కనుక బ్రౌన్ బ్రెడ్ ను కొనుగోలు చేసేటప్పుడు 100 శాతం గోధుమలతో, తృణ ధాన్యాలతో చేసిన బ్రెడ్ ను చూసి మాత్రమే కొనుగోలు చేయాలి.

ప్యాక్ చూసి మోసపోవద్దు..


గోధుమలతో, హెూల్ గ్రెయిన్ లతో చేసిన బ్రౌన్ బ్రెడ్ లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. అలాగే పోషకాలు కూడా అధికంగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల పేగుల్లో కదలికలు ఎక్కువగా ఉంటాయి. పేగులల్లో మంచి బ్యాక్టీరియా శాతం పెరుగుతుంది. మొత్తం జీర? ఆరోగ్యానికి ఇవి మద్దతును ఇస్తాయి. కనుక వైట్ బ్రెడ్ కంటే బ్రౌన్ బ్రెడ్ ను తీసుకోవడమే మంచిది. ఇక బ్రౌన్ బ్రెడ్ ను తయారు చేసే కంపెనీలు మార్కెటింగ్ కోసం ఆరోగ్యానికి మేలు చేస్తాయని ప్రకటనలు ఇస్తూ ఉంటారు. రంగులతో చేసే బ్రౌన్ బ్రెడ్ ను తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎటువంటి ఉపయోగం ఉండదు. 100 శాతం గోధుమలతో చేసిన బ్రౌన్ బ్రెడ్ ను తీసుకోవడం వల్ల మాత్రమే ఆరోగ్యానికి మేలు కలుగుతుందని, బ్రెడ్ ను కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్త వహించడం చాలా అవసరమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

# వాల్ స్క్వాట్స్ (గోడ కుర్చీ) వ్యాయామం అసలు చేయాలి..? దీంతో కలిగే లాభాలు ఏమిటి..?

శరీర ఆరోగ్యాన్ని, బలాన్ని పెంచడానికి మనం అనేక రకాల వ్యాయామాలు చేస్తూ ఉంటాం. మనం సులభంగా చేయదగిన వ్యాయామాల్లో వాల్ స్క్వాట్స్ కూడాఒకటి. వీటిని వాల్ సిట్స్, గోడ కుర్చీ అని కూడా పిలుస్తారు. వీపును గోడకు ఆనించి, స్క్వాట్ పొజిషన్‌లోకి వంచి బాల్ ను కొంత సమయం పాటు పట్టుకుని చేసే ఈ వ్యాయామాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ముఖ్యంగా క్వాడ్రిసెప్స్, గ్లూట్స్, హామ్ స్ట్రింగ్స్, కోర్ కండరాలను బలంగా చేస్తాయి. ఈ వ్యాయామం చేయడం వల్ల ఓర్పు, స్థిరత్వం కూడా పెరుగుతుంది. ఎటువంటి పరికరాలు అవసరం లేకుండా చేసే ఈ వ్యాయామాల వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. వాల్ స్క్వాట్స్ చేయడం వల్ల మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, అలాగే ఈ వాల్ స్క్వాట్స్ ను ఎలా చేయాలి.. అన్న విషయాలను ఫిట్ నెస్ నిపుణులు వెల్లడిస్తున్నారు.

వెన్నెముక ఆరోగ్యానికి..

వాల్ స్క్వాట్స్ చేయడం వల్ల దిగువ శరీర భాగంలో ఉండే కండరాలు బలంగా తయారవుతాయి. దీంతో చలనశీలత, స్థిరత్వం పెరుగుతుంది. నడక, మెట్లు ఎక్కడం వంటి రోజువారి కదలికలను సులభంగా చేయవచ్చు. వాల్ స్క్వాట్స్ చేయడం వల్ల ఉదర, నడుము కండరాలు బలంగా తయారవుతాయి. దీంతో వెన్నెముక స్థిరత్వం పెరుగుతుంది. వెన్నునొప్పి వంటి సమస్యలు తగ్గుతాయి. వాల్ స్క్వాట్స్ చేయడం వల్ల శరీర దిగువ భాగంలో ఉండే కండరాల ఓర్పు, స్థిరత్వం పెరుగుతుంది.



Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy